


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 30-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 173 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సంక్షేమ విప్లవం తెచ్చిన ఘనత తెదేపాదే

**38 ఏళ్లుగా తెదేపాని గుండెల్లో పెట్టుకొని, పసుపు జెండా భుజాన మోస్తున్న సైనికులకు చంద్రబాబు ధన్యవాదాలు**

**పార్టీ ఆవిర్భావ సందర్భంగా సీఎం**



అమరావతి: పారిశ్రామిక, క్షీర, హరిత విప్లవాల తరహాలోనే రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తెచ్చిన ఘనత తెదేపాదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పేదరికం లేని ఆనందదాయక సమాజం ఏర్పాటే తెదేపా లక్ష్యమని, ఈ సంక్షేమ విప్లవాన్ని ఎన్టీఆర్‌కు అంకితం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం తెదేపా నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో బూత్ కన్వీనర్లు, సేవామిత్రలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తెలుగుదేశం సభ్యులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వాడవాడలా పసుపు జెండా రెపరెపలాడాలని సీఎం ఆకాంక్షించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజల మధ్య వేడుకగా జరపాలన్నారు. ఎన్టీఆర్ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.

38 ఏళ్లుగా తెదేపాని గుండెల్లో పెట్టుకొని, పసుపు జెండా భుజాన మోస్తున్న సైనికులకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. 8 ఏళ్ల చరిత్రలో ఏ పార్టీకీ దక్కని గౌరవం తెదేపాకి దక్కిందని, మొత్తం 23 ఏళ్ల అధికారం ప్రజల్లో తెదేపా ఆదరణకు నిదర్శనమన్నారు. ప్రజలే ముందు (పీపుల్ ఫస్ట్), సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ల- అన్న ఎన్టీఆర్ బాటే తమ మార్గమని తెలిపారు. సంక్షేమంలో తరువాయి 2లో..

## సూర్యోదయం కావాలా.. పుత్రోదయం కావాలా?

**● ఐదేళ్లు నిద్రాహారాలు మాని పనిచేశా ● కర్నూలు సభలో ప్రధాని మోదీ**



కర్నూలు: ఏపీలో డబుల్ ఇంజిన్‌తో పాలన కావాలంటే ఏప్రిల్ 11న జరిగే ఎన్నికల్లో భాజపాకు ఓటువేసి గెలిపించాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. డబుల్ ఇంజిన్ అంటే కేంద్ర రాష్ట్రాల్లో భాజపా ప్రభుత్వం ఉండాలని ఆయన వివరించారు. కర్నూలులో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో మోదీ మాట్లాడారు. సూర్యోదయ ఆంధ్రప్రదేశ్ కావాలా.. పుత్రోదయ ఏపీ కావాలా?అనే విషయాన్ని ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. రాష్ట్రంలో పుత్రుడి రాజకీయ భవిష్యత్తుకు సూర్యాస్తమయం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అభివృద్ధిలో కేంద్రానికి ఏపీ ప్రభుత్వం సహకరించట్లేదని మోదీ ఆరోపించారు.

**ఐదేళ్లు నిద్రాహారాలు మాని పనిచేశా**

స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి ఒక ప్రధాని కర్నూలుకు వచ్చారు. ఈ అదృష్టం నాకే కలిగింది. 2019 ఎన్నికల్లో విజయ సంకల్ప దీక్షతోపాటు కృతజ్ఞతలు చెప్పేందుకు మీ ముందుకు వచ్చా. ఐదేళ్ల క్రితం మీరు నాకు వేసిన ఓటు వల్ల మీకు ప్రధాన సేవకుడిగా మారాను. ఐదేళ్లు పగలు, రాత్రి నిద్రాహారాలు మాని పని చేశా. ఈ చౌకీదార్ ఐదేళ్లలో ఏపీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని విధాలా పని చేశారు. నేను మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు వేస్తాను. మొదటి మంత్రివర్గ సమావేశంలో పోలవరానికి అనుమతులు ఎవరు మంజూరు చేశారు? అనంతపురంలో మొదటి కేంద్రీయ విద్యాలయం ఎవరిచ్చారు? కర్నూలులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, సోలార్ పవర్ పార్క్ ఎవరిచ్చారు? విశాఖ రైల్వే జోన్ ఎవరిచ్చారు? ఏపీ మొదటి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ ఎవరిచ్చారు? మొదటి గిరిజన విశ్వవిద్యాలయం, విపత్తు తరువాయి 2లో..

## ఐదేళ్ల పాలనలో చంద్రబాబు అందరినీ మోసం చేశారు



- మరోసారి దోచుకోవడానికి వస్తున్నాడు..
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి.. వచ్చేది మన ప్రభుత్వమే
- ఒంటరిగా ప్రచారం చేయలేక దిల్లీ నుంచి నేతల్ని రప్పిస్తున్నారు ఎన్నికల ప్రచారంలో జగన్

సంతనూతలపాడు: గత ఐదేళ్లలో ప్రజలపై పన్నుల భారం మోపిన సీఎం చంద్రబాబుకు జనాన్ని చూస్తే భయం పట్టుకుందని, అందుకే ఒంటరిగా ప్రచారం చేయలేక దిల్లీ నుంచి నేతల్ని రప్పిస్తున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ విమర్శించారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. సాగు, తాగు నీరు రెండింటికీ ఇబ్బంది నెలకొందని, అందుకే దివంగత నేత వైఎస్ఆర్ ఆనాడు గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులు చేపట్టారని గుర్తుచేశారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ఇప్పుడు గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. రామతీర్థంకు సాగర్ నీరు కూడా ఇప్పించుకోలేకపోయారని విమర్శించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు వైఎస్సార్ హయాంలోనే పూర్తయినా ఆ ప్రాజెక్టు కింద పంట కాల్వలను ఐదేళ్లలో పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. 11 గ్రామాల్లో ఇంకా తరువాయి 2లో..

## ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ బదిలీ



అమరావతి: ఇంటెలిజెన్స్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనను పోలీసు ప్రధాన కార్యాల యానికి రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు సీఎస్ అనిల్ చంద్ర పునేఠా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఐపీఎస్ బదిలీల విషయంలో ఎన్నికల సంఘం జారీచేసిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ఏపీ హైకోర్టు స్పష్టంచేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఐబీ చీఫ్‌తో తరువాయి 2లో..




## భీమిలి కోటకు రాజు ఎవరు ?...



*సార్వత్రిక ఎన్నికల కాలం దగ్గర పడడంతో విశాఖ లో రాజకీయ ముఖ్య చిత్రం రసవత్తరంగా మారింది. విశాఖ నగరానికి దగ్గర ల్లో ఉన్న భీమిలీ నియోజకవర్గం ఎంతో ప్రాముఖ్యం సంతరించుకొంది. ఈ నియోజకవర్గంలో వైసీపీ నుండి ముత్తంశెట్టి శ్రీనువాసురావు టీడీపీ నుండి సబ్బం హరి జనసేన నుండి పంచకర్ల సందీప్ ఎమ్మెల్యే గా భీమిలీ నియోజకవర్గం విషయంలో పోటీపడుతున్నారు.* వార్త 8లో..

## సౌభాగ్య 'సీమ' అభివృద్ధి

- రాయలసీమ రైతులను ఆదుకుంటామం
- పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన ఆర్థికసాయం అందిస్తాం



కర్నూలు: సౌభాగ్య సీమ పథకం ద్వారా రాయలసీమ రైతులను ఆదుకుంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ పథకం కింద కేసీ కెనాల్ ద్వారా రెండు పంటలకు నీరందిస్తామని చెప్పారు. కర్నూలు జిల్లా నందికొట్కూరులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన ఆర్థికసాయం అందిస్తామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక వెంచర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాయలసీమను తరువాయి 2లో..

### వీవీప్యాట్ల లెక్క పెంచితే..
## కౌంటింగ్‌కు 6 రోజులు
**ప్రస్తుత విధానమే బాగుందన్న ఈసీ**

దిల్లీ: లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో వీవీప్యాట్ల లెక్కింపును పెంచాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానానికి వెల్లడించింది. ఒకవేళ వీటి లెక్కింపును పెంచితే గనుక మొత్తం ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు వెల్లడించడానికి కనీసం ఆరు రోజులు పడుతుందని ఈసీ పేర్కొంది. ప్రతి నియోజకవర్గం పరిధిలో కనీసం 50 శాతం వీవీప్యాట్‌లను లెక్కించేలా ఈసీకి ఆదేశాలు జారీ చేయా లంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహా దాదాపు 21 పార్టీల నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలి సిందే. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. వీవీప్యాట్ స్లిప్పులను లెక్కించడంలో ఉన్న అభ్యంతరాలు తెలుపుతూ అఫిడవిట్ తరువాయి 2లో..



### పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి
# 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు

పెద్దాపురం : పెద్దాపురం అసెంబ్లీ నియోజక వర్గానికి 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని వీరికి సంబంధించిన ఎన్నికల గుర్తులు కేటాయింపు జరిగిందని నియోజకవర్గ రిటర్నింగు అధికారి మరియు ఆర్డీ ఓ ఎన్.ఎస్.వి.బి. వసంతరాయుడు తెలిపారు. శుక్రవారం ఆర్డీఓ పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగు అక్షర మాలను అనుసరించి ఎన్నికల కమీషన్ నిబంధనలు మేరకు బ్యాలెట్ పేపరులో వారి స్థానాలు, గుర్తులు కేటాయించామని తెలిపారు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వై.ఎస్.ఆర్.సి.పి) అభ్యర్థిని తోట సరస్వతి అనే వాణి (సీలింగుఫ్యాన్) భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి దొరబాబు తుమ్మల (హస్తం), తెలుగుదేశం అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప (సైకిల్), భారతీయ జనతాపార్టీ అభ్యర్థి యార్లగడ్డ రామ్ కుమార్ (కమలం), పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి అమ్మన్న వేటుకూరి (ఫ్లూట్), జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి గొరకపూడి చిన్నయ్యదొర (గాజులు), జన సేన పార్టీ అభ్యర్థి తుమ్మల రామస్వామి (బాబు) (గ్లాస్ టంబ్లర్), ముందడుగు ప్రజాపార్టీ అభ్యర్థి దివిలి సతీష్ ( టెలిఫోన్), జనజాగృతి పార్టీ అభ్యర్థిని కె.రమణమ్మ మైక్), స్వతంత్ర అభ్యర్థి జోకా విజయ్ కుమార్ (బకెట్) గుర్తులు కేటాయింపు జరిగాయని ఆర్వో తెలిపారు.

## ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలి : డాక్టర్ సత్యవతి



అనకాపల్లి : ప్రజలకు మరింత సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని వైఎస్ ఆర్పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సత్యవతి అన్నారు. శుక్రవారం పట్టణంలో విస్తృతంగా పర్యటన చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతున్న అనకాపల్లిని కనకాపుర్‌గా మార్చడానికి వైఎస్ఆర్పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మహిళలను అభ్యర్ధించారు. తనను గెలిపిస్తే జీవితాంతం సేవ చేసుకుంటానని ఆమె అన్నారు. గ్రామీణ జిల్లాగా పేరు పొందిన అనకాపల్లికి మరింత అభివృద్ధిని చేస్తామన్నారు. వైఎస్ఆర్ పార్టీ నేత జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా ఓటర్లందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, నారపిన్ని చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, బొడ్డేడ శివ, జాజుల రమేష్, పలక రవి, ఆళ్ల నాగేశ్వరరావు, కొణతాల మురళీ, వినకోట రాజాన సతీష్, పొలమరశెట్టి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ వారు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి - మండల టీడీపీ నాయకులు



సబ్బవరం : వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న టిడిపి నాయకులు మిడతాడ మహలక్ష్మినాయుడు ఆధ్వర్యంలో ప్రెస్ నోట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు వాస్తవాలు గ్రహించి వాస్తవాలు రాయాలని కోరారు. వైసిపి వారే వైసిపి కండువాలు కప్పుకొని గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు. ఇరువాడ గ్రామంలో సబ్బవరంలో పెదనాయుడుపాలెంలో గొటివాడలో చేరిన వారంతా వైసిపి వారేనని వేరే పార్టీ నుండి చేరారని టిడిపి సానుభూతిపరులని పేపర్లలో రాయమేంటని ప్రశ్నించారు. టిడిపి కార్యకర్తలు, వైసిపిలో చేరలేదని ఆయన అన్నారు. అవాస్తవాలు రాయకూడదని ,అవాస్తవాలు మాట్లాడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గవరఅప్పారావు,గండి దేముడు, కొటాన అప్పారావు, దొడ్డి ప్రకాష్, బొండా సత్యారావు, పి.బుచ్చిరాజు రేషిపూడి రమణ, కె శ్రీను, పల్లా తాతారావు, అక్కుబాబు, గొర్లె సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి పలువురు చేరిక



అచ్యుతాపురం : మండలంలో కొండకర్ల గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం యలమంచిలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు సమక్షములో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు .వారికి పంచకర్ల పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రగడ నాగేశ్వరరావు ,ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రచార హోరు...

అరకులోయ : అరకు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పార్టీల అభ్యర్థులు పేర్లు ఖరారు కావడంతో ప్రచారాల హోరు తీవ్రమైంది వైఎస్ఆర్ పార్టీ శుక్రవారం అరకు సంతలో కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు అభ్యర్థి చెట్టి, పాల్గొన్న ఓటర్లను కలిసి తమ ఓటును వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పేను గుర్తుపై వేసి అరకు నియోజకవర్గంలో ఘనవిజయం సాధించేలా రాబోయే కాలంలో మన అందరి ప్రభుత్వం వచ్చేలా మిగతా పార్టీలకు గుణ పాఠం చెప్పే లా ప్రతి ఒక్కరు గుర్తించి వైకాపాకు ఓటు వేసి గెలిపించాలని అరకు సంతలో ప్రచారం హొరెత్తించారు రాబోయే రోజుల్లో జగన్ సీఎం అయితే గిరిజన ప్రాంతం అభివృద్ధి బాటలో ఉంటుందని ఆయన ప్రచారంతో మారుమ్రోగుతున్నాయి.

## వైకాపా విజయానికి కృషి చేయాలి

రాజాం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా గెలుపు లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు అన్నారు. శుక్రవారం సాయంత్రం డోలపేటలో పలు వీదుల్లో ఆయన తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజన్న రాజ్యం రావాలంటే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చెయ్యవలసిన భాద్యత అందరిపైన ఉందని అన్నారు. నవరత్నాల పదకాలద్వారా ప్రతీ కుటుంబానికి సంక్షేమ పధకాలు అందించనున్నామన్నారు. ఆపార్టీ నాయకులు పాలవలస శ్రీనివాసరావు, కరణం సుధర్సనరావు, గోపి, వంజరాపు విజయకుమార్, అశపు సూర్యం, పారంకోటి సుధ, పొట్నూరు లక్ష్మణరావు, కెంబూరు నారాయణరావు, గోకవలస చిన్నంనాయుడు(డాక్టర్),బూరాడ అప్పలనాయుడు, అల్లిన మురళీకృష్ణ, ఉదయాన మురళికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా తెలుగుదేశం పార్టీ
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ములగాడ: తెలుగుదేశం పార్టీ స్థాపించి 37 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం 49 వ వార్డు పరిధిలోగల మల్కాపురం కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదవాడి ఆకలి కేకలు నుండి పుట్టిందని సుఖ సంతోషాలతో ఉండేవిధంగా ప్రజా సంక్షేమ ప్రవేశ పెట్టి ప్రజలకు ఎన్టీ రామారావు అందించాలని ఇదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకాలను అమలు చేస్తూ ఎన్టీ రామారావు ఆశయాల్ని ప్రజల ముందుకు తీసుకువెళుతూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వస్తున్నారని ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో కూడా మీ అమూల్యమైన ఓటు గుర్తును సైకిల్ పై వేసి మళ్లీ చంద్రన్న పాలన రావాలని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు 49 వ వార్డు మహిళా అధ్యక్షురాలు శి లక్ష్మి ఉరుకుటి పైడిరాజు కొనారి అప్పారావు బర్ల కనకరాజు ఉరుకుటి తాతారావు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీలోకి జాలారిపేట యువకులు చేరిక



పరవాడ: పరవాడ మండలము జాలారి పేటకు చేందిన యువకులు శుక్రవారము వైసిపి పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ సమక్షంలో యువకులు వైసిపితీర్దము పుచ్చుకున్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ్బసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, చుక్క రామునాయుడు, సిరపురపు అప్పల నాయుడు, బొందిఅచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## సూర్యోదయం కావాలా.. పుత్రోదయం కావాలా?

నిర్వహణ సంస్థ, ఐఐపీ, ఐఐఎఫ్‌టీ, ఐఐపీ, ఎన్ఐటీటీ ఎవరిచ్చారు?. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, రాజమండ్రి, కడప విమానాశ్రయాల విస్తరణ ఎవరు చేశారు? మీ కోసం ఈ చౌకీదార్ ఇవన్నీ చేశారు అని మోదీ అన్నారు.

అందుకే స్టిక్కర్ బాబు అయ్యారు

ఏపీలో కేంద్రం చేపట్టే కొత్త కార్యక్రమాలతో ఇక్కడి యువత బంగారు భవిష్యత్తుపై భద్రత ఏర్పడింది. నేనింకా ఎక్కువ పనులు చేసేందుకు కావాల్సిన ఆలోచనలు నా వద్ద ఉన్నాయి. కానీ, ఇక్కడి ప్రభుత్వం సహకరించట్లేదు. రాబోయే ఏప్రిల్ 11న రెండు ముఖ్యమైన కారణాలు జరగబోతున్నాయి. ఎస్‌యూఎన్ (ఖాఖచీ) అంటే ఉదయిస్తున్న సూర్యుడు.. ఎస్ఓఎన్ (ఖాచీ) అంటే కుమారుడు.. భాజపాకు వేసే ఓటు వల్ల ఉదయించే ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. ఏపీకి సూర్యోదయం కావాలా వద్దా? పుత్రుడి రాజకీయ భవిష్యత్తుకు సూర్యాస్తమయం కావాలి. డబుల్‌ఇంజిన్ అంటే కేంద్ర రాష్ట్రాల్లో భాజపా ప్రభుత్వం. దీనివల్ల రాష్ట్రాభివృద్ధి రెండింజన్లపై పరుగులు పెడుతుంది. ఏదైనా పథకం ప్రారంభిస్తే అందులో కుంభకోణం జరిగిందని పూర్వం చెప్పుకుంటున్నారు. ఇప్పుడు పథక రచనే కుంభకోణమయంగా మారుతోంది. ఈ రాష్ట్రంలో ప్రతి పనీ అవినీతిమయం. ఈ చౌకీదార్ మీ రక్షకుడు. ఈ ప్రభుత్వానికి లెక్కలు అడిగితే ముఖ్యమంత్రి యూ టర్న్ తీసుకున్నారు. తన రాజకీయ స్వార్థం కోసం తన అసమర్థతను కప్పి పుచ్చుకొనేందుకు అబద్ధాలు చెబుతున్నారు. పొలవరం త్వరగా పూర్తి కావాలని కేంద్ర ప్రభుత్వం రూ.7 వేల కోట్లు విడుదల చేసింది. పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల పనులు పూర్తి కాని పరిస్థితి ఉంది. కేంద్రం నుంచి వచ్చే పథకాలకు తమ స్టిక్కర్ అతికించుకుని తమవని చెప్పుకుంటున్నారు. అందుకే సీఎం చంద్రబాబు స్టిక్కర్ బాబు అయ్యారు అంటూ మోదీ ఎద్దేవా చేశారు.

## ఐదేళ్ల పాలనలో చంద్రబాబు అందరినీ మోసం చేశారు

పునరావాస పనులే జరగలేదని, దీన్ని బట్టే సీఎంకు ప్రకాశం జిల్లాపై ఉన్న అశ్రద్ధ కనబడుతోందని విమర్శించారు. ప్రకాశం జిల్లాలో పొగాకు రైతుల పరిస్థితి కూడా దారుణంగా ఉందన్నారు. కంది పంటకు కనీస మద్దతు ధర రావడంలేదన్నారు.

చంద్రబాబు హయాంలో గ్రానైట్, పాలిషింగ్ యూనిట్ల విద్యుత్ ఛార్జీలు, రాయల్టీ పెంచడం వల్ల పరిశ్రమలు మూతబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నెలకొందన్నారు. పాఠశాలల సంఖ్య తగ్గి బార్ల సంఖ్య పెరుగుతోందని ఎద్దేవా చేశారు. కేజీ నుంచి పీజీ వరకు విద్య ఉచితంగా లేదని, నారాయణ సంస్థల కోసం ఏకంగా రాష్ట్రంలో 6వేల పాఠశాలలను మూసివేయించారని ఆరోపించారు. మద్యం నియంత్రణ చేస్తామని.. ఊరూరా బెల్టుషాపులను పెంచారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్లు పెరగలేదు గానీ, గ్రామాల్లో జన్మభూమి కమిటీల మాఫియా పెరిగిందని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ఆర్టీసీ ఛార్జీలు, కరెంటు ఛార్జీలు, ఇంటి పన్నులు, నీటి ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని విమర్శించారు. అమరావతి పేరుతో అమరేశ్వరుడి భూములు కూడా వదల్లేదన్నారు. రాజధాని నిర్మాణం పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని విరుచుకుపడ్డారు.

## సంక్షేమ విప్లవం తెచ్చిన ఘనత తెదేపాదే

ఏపీ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, జనాభాలో 98 శాతం మందికి ప్రభుత్వ లబ్ధి అందడం ఒక చరిత్ర అన్నారు. 38 ఏళ్ల పూర్తి పరిపక్వతతో తెలుగుదేశం పార్టీ ఉందని, అద్భుతాలు సృష్టించే నడి వయసులో ఉన్నామన్నారు. సకల జనుల సౌభాగ్యం తెలుగుదేశం లక్ష్యమని స్పష్టంచేశారు. ఒక కులానికో, ఒక ప్రాంతానికో తెదేపా పరిమితం కాదని, చంద్రబాబు అందరివాడని అన్నారు. అన్నివర్గాల ప్రజలకు తెలుగుదేశం అండగా ఉంటుందని తెలిపారు. ఆనంద ఆంధ్రప్రదేశ్ తమందరి లక్ష్యమని, అందరికీ ఆమోదయోగ్య పాలన ఇస్తామన్నారు.

గాజువాకలో గర్భిణిపై వైకాపా నేతల దాడి అమానుషమని, వైకాపా అరాచకాలను అందరూ ఖండించాలన్నారు. నేరగాళ్ల పార్టీ వైకాపాను చిత్తుగా ఓడించాలని, జగన్‌కు ఓటేస్తే నేరగాళ్లకు ఓటేసినట్లేనని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

**వైకాపాకు సాయం చేసేందుకే రాష్ట్రానికి మోదీ**

మాట నిలబెట్టుకోవడం చేతకాక ఏపీకి నమ్మక ద్రోహం చేసిన మోదీ.. ఆర్థిక నేరస్థులతో కలిసి కుమ్మక్కయ్యారని తెలుగుదేశం అధినేత చంద్రబాబు విమర్శించారు. విభజన గాయాలతో కుదేలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెంకన్న సాక్షిగా మోదీ మాటిచ్చారని మరోసారి గుర్తుచేశారు. ప్రత్యేక హోదా ఇస్తామని, లక్ష కోట్లు దోచుకున్న స్కామాంధ్ర ఆర్థిక నేరస్థులను కటకటాల వెనుక ఉంచుతానన్న మోదీ.. ఇప్పుడు వారితోనే జట్టుకట్టారని ట్విటర్ వేదికగా ధ్వజమెత్తారు. చంద్రబాబుతో రాష్ట్రం బంగారు భవిష్యత్ వైపు అడుగులు వేస్తుందని మోదీనే చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని, దేశాన్ని భ్రష్టు పట్టించడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రైతులను, యువకులను, వ్యాపారులను, మైనారిటీలను, ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టారని దుయ్యబట్టారు. ఒక్క విభజన హామీ కూడా అమలు చేయకుండా.. వైకాపాకు సాయం చేయడానికి నిస్సిగ్గుగా మోదీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని విమర్శించారు. ఏపీ ప్రజలు మేల్కోవాలని, ధర్మపోరాటంతో రాష్ట్ర ద్రోహులకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ బదిలీ

పాటు కడప, శ్రీకాకుళం ఎస్పీలను బదిలీ చేస్తూ ఇటీవల ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈసీ తీరుపై మండిపడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల విధులతో ఐబీ చీఫ్‌కు సంబంధం లేదని పేర్కొంటూ ఆయన బదిలీని నిలుపుదల చేసింది. ఇదే విషయమై హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో డీజీని ప్రభుత్వం బదిలీ చేసింది.

**సౌభాగ్య సీమ ద్వారా సీమ అభివృద్ధి**

కరవు ప్రాంతంగా ప్రకటిస్తామన్నారు. ఇది పదేళ్లు పాటు అందుబాటులో ఉంటుందని చెప్పారు. రైతులకు రుణమాఫీ చేస్తామని, ప్రతి రైతుకూ రూ.5వేలు పింఛను ఇస్తామని హామీ ఇచ్చారు. ఎకరాకు రూ.8వేలు చొప్పున పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

**వీవీప్యాట్ల లెక్క పెంచితే.. కౌంటింగ్‌కు 6 రోజులు ప్రస్తుత విధానమే బాగుందన్న ఈసీ**

దాఖలు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో నేడు ఈసీ తమ స్పందన తెలియజేసింది. ఎన్నికల నిర్వహణకు ప్రస్తుతమున్న విధానం సరైందేనని, రానున్న ఎన్నికల్లోనూ ఇదే విధానాన్ని అవలంబిస్తామని ఈసీ వెల్లడించింది.

ప్రస్తుతం ఒక అసెంబ్లీ స్థానంలో ఒక్క వీవీప్యాట్‌ను మాత్రమే ఎంచుకుని దానిలోని ఓటరు స్లిప్పులను లెక్కిస్తున్నారు. దీనివల్ల ఆ నియోజకవర్గంలో పోలైన ఓట్లలో కేవలం 0.44 శాతం ఓటరు స్లిప్పులను మాత్రమే లెక్కిస్తున్నారు. ఇన్ని తక్కువ స్లిప్పులు లెక్కిస్తే కచ్చితత్వం తెలియదని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఎన్నికలు పారదర్శకంగా జరగాలంటే కనీసం 50శాతం వీవీప్యాట్లను లెక్కించేలా ఆదేశాలివ్వాలని కోరాయి.

# బీజేపీని అఖండ మెజార్టీతో గెలిపించాలి



అనకాపల్లి : దేశం కాంగ్రెస్ వలన సంక్షోభంలోనికి కూరుకు పోయిందని, అన్ని రంగాలలో విఫలమయ్యిందని, బిజేపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి గండి వెంకటసత్యనారాయణ, శాసన సభ అభ్యర్థి పొన్నగంటి అప్పారావు అన్నారు. గురువారం రాత్రి పార్లమెంట్ పరిధిలో ఉన్న, ఆ పార్టీ ఎమ్మెల్యేలతో కలిపి స్థానిక విలేకర్ల త మాట్లాడారు. అందుకే ఆపార్టీని పక్కన పెట్టి బిజేపీని గెలిపించాలన్నారు. ప్రధానిగా మోడీ అధికారాన్ని చేపట్టి దేశాన్ని ప్రగతి పదం వైపు నడించారన్నారు. ఆయన హాయంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. భారత దేశం యొక్క ప్రతిష్ట ప్రపంచమంతా చాటి చెప్పారన్నారు. జిఎస్టీ అమలులో కి తీసుకురావడం ద్వారా పన్నులను సరళీకృతం చేసి స్థిరమైన ధరలను నెలకొల్పారన్నారు. దేశమంతా స్వచ్ఛభారత్‌లో భాగంగా సుమారు 7 కోట్ల మరుగుదొడ్లను, నిర్మించి పారిశుధ్యంపై విస్తృ అవగాహన కల్పించారన్నారు. 13 కోట్ల మందికి ముద్రాలోన్లు ద్వారా మహిళలలు సహాయం అందించారని, రెండు కోట్ల మంది పేద ప్రజలకు ఉచిత ఇల్లు కట్టించి ఇచ్చారని ఒక ఆంధ్రాలోనే 12 లక్షలు గృహాలు నిర్మించిన ఘనత బిజేపీదే అన్నారు. దేశంలో ప్రతీ పౌరుడుకి బ్యాంకు అకౌంట్ ఉండాలని 30 కోట్లు నూతన బ్యాంకు అకౌంట్లు తెరిపించి సంక్షేమ పథకాలు డబ్బులు నేరుగా అకౌంట్‌లోకి బదిలీ చేయడం జరుగుతుందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలన్నా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి బాట పట్టాలన్నా మోడీ సారధ్యంలో బిజేపికి పట్టం గట్టాలన్నారు. 2014 ఎన్నికలలో టీడీపీ పొత్తుతో గెలిచిన కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని చంద్రబాబునాయుడు మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలకు తన పేర్లు పెట్టుకుని ప్రచారం చేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో భూఆక్రమణలు, ఇసుక దందాలు, లిక్కర్ మాఫియా, ప్రతీ రంగంలో అవినీతికి పాల్పడుతూ రాష్ట్రాన్ని అడ్డుగోలుగా దోచుకుంటున్న తెలుగుదేశంపార్టీకి తగిన గుణపాటం చేప్పాలన్నారు.

చోడవరం మొల్లి వెంకటరమణ, మాడుగుల మండల సంతోషి, సుబ్బలక్ష్మి, నర్సీపట్నం గాదే శ్రీనివాసరావు, యలమంచిలి మైలపల్లి అప్పారావు, కార్యకర్తలు, బిజేపీ నాయకులు బివిఎస్ వర్మ, కొణతాల అప్పలరాజు, పీలా మురళీ, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య ర్యాలీ




సాగర్‌నగర్ : రానున్న ఎన్నికలలో ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని, ఏవిధమైన ప్రలోభాలకు లొంగ కుండా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరుతూ గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో స్థానిక బీచ్ రోడ్డులో శుక్రవారం చైతన్య ర్యాలీని నిర్వహించారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ ర్యాలీని ప్రారంభిస్తు ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రభుత్వాలపై తమ నిర్ణయాలును తెలపాడానికి ఓటు ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఓటర్లు పూర్తి స్థాయిలో పాల్గొని ఓటింగ్ శాతం పెరిగినప్పుడే సరైన నిర్ణయం వెలువడతుందన్నారు.యువ ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు, పలువురు సీనియర్ ప్రొఫసర్‌లు విద్యార్థులు ఆర్.కె.బీచ్ సమీపం నుంచి వై. ఎం.సిఏ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు.

## అప్పన్న హుండీ లెక్కింపు 91 లక్షల 40వేల ఆదాయం



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీల లెక్కింపు సింహగిరిపై శుక్రవారం నాడు దేవస్థానం అధికారులు నిర్వహించారు.

భక్తులు స్వామివారికి గత ఇరవైమూడు రోజులకు సమర్పించిన నగదు 91లక్షల 40వేల 946 రూపాయలు కాగా బంగారం 0. 141.500 గ్రాములు,వెండి 8 .665 .000 కేజీలు , యూఎస్ఏ డాలర్స్ 70 , ఆస్ట్రేలియా 20 డాలర్లు , బ్యాంక్ ఆఫ్ మలేషియా 26ఆర్ ఎం యూఏఈ 120 దిరామ్స్ ,ఖతార్ 20 రియాధ్స్ , యూ ఏ ఈ 80 దీరామ్స్ ,సింగపూర్ 6 డాలర్లు భక్తులు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లు సూపర్నెంట్ లు ఇతర సిబ్బంది వివిద సేవా సంస్థల వాలంటీర్స్ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జనసేన సహకారం లేనందునే పోటీ నుంచి ఉపసంహణ

### - దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు



డాబాగార్డెన్స్: సామాజిక న్యాయమే ధ్యేయం గా పని చేస్తానని, పదేపదే చెబుతున్న జనసేన దానికి విరుద్ధంగా బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తనకు సహకారం అందించేలేనశీదుకే ఎన్నికల పోటీ నుంచి ఉపసంహరించుకున్నాను అంటూ దళిత సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు పేర్కొన్నారు. శుక్రవారం పౌర గ్రంథాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా బీఎస్పి పార్టీ తరపున నామినేషన్ వేశానన్నారు. కానీ జనసేన, బీఎస్పీ పార్టీల మధ్య పొత్తు కారణంగా విశాఖ ఉత్తరం నుంచి జనసేన తనకు సీటు కేటాయించకపోవడం చాలా బాధించిందని పేర్కొన్నారు. తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం జిల్లా వరకూ బహుజనులకు, సామాజిక న్యాయ ఉద్యమకారులకు ఒక్క సీటు కూడా జనసేన కేటాయించకుండా అన్యాయం చేసింది అన్నారు. జనసేనకు మాటల్లోనే సామాజిక న్యాయం తప్ప చేతల్లో లేదని విమర్శించారు. ఈ కారణాల వల్ల తన నామినేషన్ను ఉపసంహరించుకున్నానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నేతలు బంగారి సత్యవేణి, చింతాడ సూర్యం, కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న మాతృ భాష -సంస్కృతి పై సదస్సు



డాబా గార్డెన్స్: ఈనెల 31వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీ టి ఎల్ ఎన్ సభా హాల్లో ఉదయం 10 గంటల నుంచి తెలుగు మాతృ భాష, సంస్కృతి పై సదస్సును నిర్వహించ నున్నట్లు సమైక్యభారతి ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ విశాఖ జిల్లా కార్యదర్శి జవ్వాది లక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాష అంత రించి పోకుండా ఇటువంటి సమావేశాలు, సభలు నిర్వహించడం ఎంతో ఉత్తమమైనదని పేర్కొన్నారు. మాతృభాషలోనే విద్యను అభ్యసించడం ఎంతో చక్కటి విధానం అని పేర్కొన్నారు. తెలుగు భాష విలువలను నేటి తరానికి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు బోధించాలని ఆమె కోరారుఎం ఈ సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి తెలుగు భాష పండితులు పద్దయ్య, నందిని సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి, జయప్రకాష్, గరిమెళ్ళ నాగేశ్వరరావు తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సమైక్య భారతి ప్రతినిధులు భాస్కరాచారి, రామరాజు, కన్నయ్య, విజయ్ కుమార్ రెడ్డి, వానపల్లి వేణు, కోరుకొండ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న సీతారాం



అనకాపల్లి : అనకాపల్లి పట్టణం గవరపాలెంలో శుక్రవారం ఉదయం స్వతంత్ర్య అభ్యర్థి కొణతాల సీతారాం తన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి గ్యాస్ సిలిండర్ గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనకాపల్లి సమగ్ర అభివృద్దే లక్ష్యంగా జనం మధ్యకు వచ్చిన జై అనకాపల్లి సేనను బలపరిచి స్థానికులు, స్థానికేతరులు సత్తా ఏమిటో చాటి చెప్పాలని ఓటర్లను అభ్యర్థించారు. బ్యాంకులు, భూ కుంబ కోణాలు చేసి , పార్టీల పేరుతో ప్రజల మద్యకు వచ్చి ఓట్లు దండుకునే స్థానికేతరులకు మహిళలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. గ్యాస్ సిలండర్ పై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి స్థానికుడుగా మీకు సేవచేసే భాగ్యాన్ని నాకు కల్పించాలని సీతారాం ప్రచారాన్ని ముమ్మరం చేసారు. అడుగడుగున మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్తాడ రామరాజు, షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాండ్రేగుల సునీల్, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, పామ్ పైడిరాజు, మారిశెట్టి శ్రీనివాసరావు, రాజనాల శ్రీకాంత్, సి.హెచ్.భాను, ఐనాల నాయుడు , కోరుకొండ సురేష్, కోరుకొండ జగదీష్ ,కాకినాడ రాజేష్, ఎస్.జి.ఎఫ్.గోపీ, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన వైసిపి నేతలు

యలమంచిలి రూరల్ : యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం కొండకర్ల పంచాయతీ నుండి వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణ, పిల్లి దుర్గారావు, గొంతిన భాస్కరరావు, అడపా శ్రీను, సిరసపల్లి నగేష్, అచ్చుమ్నాయుడు, రెడ్డమ్మ, సూర్యనారాయణ, కృష్ణ తదితరులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో వైసిపి నుంచి తెలుగుదేశంలోకి చేరారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - పార్టీ జెండా ఆవిష్కరించిన మంత్రి గంటా

డాబా గార్డెన్స్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశాఖ జిల్లా అర్బన్ అధ్యక్షుడు ఎస్ ఏ రెహమాన్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ లాలం భవాని, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ తదితరులతో కలసి శుక్రవారం తెలుగుదేశం పార్టీ జెండాను మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ టిడిపిని అన్న స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించారని, అప్పటినుంచి తిరుగులేని శక్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ నిలిచింది అన్నారు. కాంగ్రెస్కు ప్రత్యామ్నాయంగా ఎన్టీఆర్ టిడిపిని స్థాపించడం వల్లే పేద ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఏకచ్ఛత్రాధిపత్యానికి ఎన్టీఆర్ సైకిల్ తో బ్రేకులు వేశారని అప్పటి నుంచి నేటి వరకు తిరుగులేకుండా కార్యకర్తల అండదండలతో పార్టీ ముందుకు సాగుతూ అన్ని ఎన్నికల్లో విజయ దుందుభి మ్రోగిస్తూ ఉందని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో మాదిరిగా ఈసారి కూడా శక్తివంచన లేకుండా అందరూ కష్టపడి తెలుగుదేశం పార్టీని అన్ని నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విశాఖ జిల్లాలో 15 నియోజకవర్గాలలో పార్టీ జెండా ఎగురవేసి సీఎం చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. అనంతరం పార్టీ కార్యకర్తలు అందరూ మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వెలుబుచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బూడి కి మద్దతుగా దళిత నాయకులు విస్తృత ప్రచారం



దేవరాపల్లి : నియోజకవర్గం అసెంబ్లీ ఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా మాడుగుల మండలం లో దళిత సంఘల నాయకులు శుక్రవారం విస్తృతంగా పర్యటించి, ఎన్నికల ప్రచారం చేశారు .మండలంలోని గారికిబంద ,బిల్లలపాలెం, చిన కుర్మా , గొటివాడ,ఎం .కోడూరు,వివి అగ్రహారం, ముకుందపురం. ఎం .కోటపడు.కె .జగన్నాధపురం తదితర గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసి ఎంపి అభ్యర్థి సత్యవతి ,అసెంబ్లీ అభ్యర్థి ముత్యాల నాయుడు కు ఓటు వేసీ గెలిపించాలని కొరారు.

ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన దళిత నాయకులు కార్లి సాయి సుందరరావు ,తాడి సాగర్ ,కె .అప్పారావు ,మాజీసర్పంచ్ అల్లంగా సంజీవ్ ,తలుపుల నాయుడు ,ఎల్ .రాజు ,పి .చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా కార్యాలయం నందు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య విచ్చేసారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా సుమారు 2లక్షల 30వేల మంది బ్రాహ్మణ ఓటర్లు ఉన్నారని వారందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేయాలని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎందరో బ్రాహ్మణులు ఉన్నత పదవులను అలంకరించినా కూడా ఏనాడు బ్రాహ్మణుల సంక్షేమం కోసం పట్టించుకొన్న పాపాన పోలేదని నారా చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ 2014లో అధికారంలోనికి వచ్చిన తరువాత బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణ సంక్షేమ సంస్థను ఏర్పాటు చేసి 285 కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అర్బన్ జిల్లా అధ్యక్షుడు డా ఎస్.ఏ. రెహమాన్ మాట్లాడుతూ బ్రాహ్మణులు ఆశీర్వాద బలం ఉన్నవారని వారు ఆశీర్వదిస్తే తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి



ఎం. శ్రీ భరత్ మాట్లాడుతూ బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు శ్రమిస్తానని పార్లమెంటు పరిధిలో ఉన్న బ్రాహ్మణ ఓటర్లు అందరూ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. లాలం భాస్కరరావు మాట్లాడుతూ బ్రాహ్మణులందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేయడం శుభపరిణామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ పితామహుడు , అఖిల భారత బ్రాహ్మణ సమాఖ్య ముఖ్య సలహాదారు కోట శంకర శర్మ, వెల్లంకి భానుమూర్తి, కొమ్మనమంచి నర్సింహమూర్తి, పరిమి నాగేంద్ర, సుసర్ల ఉదయకుమార్, గంటి ప్రశాంతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీది అవినీతి రహిత పాలన : పార్లమెంట్ అభ్యర్థి పురంధేశ్వరి



భీమునిపట్నం : కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటోందని, PMAY, PMJJY వంటి పథకాలను జన్మభూమి కమిటీలు అవినీతిమయం చేసారని విశాఖ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. శుక్రవారం భీమిలి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ దేశంలో అన్ని సర్వే లు ఎన్డీయే మళ్ళీ అధికారంలోకి వస్తుందని ఘంటా పథంగా చెప్తున్నాయని, ప్రజలు కమలం గుర్తు మీద ఓటు వేసి తనను, భీమిలి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కోరాడ అప్పారావు ను గెలిపించి చట్ట సభలకు పంపాలని కోరారు. గతంలో తాను విశాఖపట్నం ఎంపీ గా వున్నప్పుడు బీ.హెచ్.పి.వి.ని భెల్ లో కలపడం తో పాటు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, భీమిలి విశాఖపట్నం బీచ్ రోడ్, ఆనందపురం అనకాపల్లి రోడ్ లకు కూడా తన హయాంలోనే అంకురార్పణ జరిగిందని తెలిపారు. అలాగే విశాఖపట్నం విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించడం, నైట్ లాండింగ్ కి అనుమతి రప్పించడం కూడా తానే చేసానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం లో అవినీతి దైనందిన కార్యక్రమంలా మారిందని ఆరోపించారు. విశాఖపట్నం లో జరిగిన భూకుంభకోణం కి సంబంధించి సిట్ ఇచ్చిన రిపోర్ట్ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టట్లేదని ఆమె ప్రశ్నించారు. చిట్టివలస జ్యూట్ మిల్ సమస్యను పరిష్కారం చేస్తానని హామీ చేశారు. సుస్థిరమైన అవినీతి రహిత పాలన కావాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించి మోడీ ని బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ భీమిలి అసెంబ్లీ అభ్యర్థి కోరాడ. అప్పారావు, అసెంబ్లీ కన్వీనర్ సరిపల్లి.రాంమోహన్,అసెంబ్లీ ఇన్ చార్జ్ ఉప్పాడ.అప్పారావు, విశాఖపట్నం నగర కార్యవర్గ సభ్యుడు రొంపిచెర్ల. కృష్ణమాచార్యులు,బీజేపి నాయుకులు జీ.సత్య నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## రేవిడి, కోరాడ, మజ్జి వలస ప్రాంతంలో టీడీపీ అభ్యర్దులు రోడ్ షో



భీమునిపట్నం: విశాఖ టీడీపీ ఎంపీ అభ్యర్థి భరత్ కి భీమిలి నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పద్మనాభం మండలం రేవిడి, కోరాడ, మజ్జి వలస ప్రాంతంలో భీమిలి టీడీపి అభ్యర్థి సబ్బం హరితో కలసి రోడ్ షోలో భరత్ పాల్గొన్నారు. గ్రామాల్లో స్థానిక పరిస్థితులపై గ్రామస్థులతో భరత్ ముచ్చటించారు. గ్రామీణ ప్రాంత యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని హామీ ఇచ్చారు. ప్రతి పల్లెలో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని భరత్ తెలిపారు.కార్యక్రమంలో మాజీమంత్రి అప్పలనరసింహారాజు, మాజీ శాసనసభ్యులు కర్రి సీతారాం, దామోదరరావు,కాళ్ళ. నగేష్, జిల్లా తెలుగు మహిళా అద్యక్షురాలు కురుమిన.లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి డివిజన్ 15, 16వ వార్డులలో అవంతి ప్రచారం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 15వ వార్డ్ రెల్లివీధి , 16వ వార్డ్ తోటవీధి లో వై.కా.పా అభ్యర్థి ముత్తంశెట్టి .శ్రీనివాస రావు (అవంతి) ప్రచారం లోపాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఆటోలలో ర్యాలీలు నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ఆయనను గెలిపిస్తాయని పలువురు అభిప్రాయం. వ్యక్తం చేశారు.

ఆయన ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథాన్ని పడుతున్నారు. వై.సి.పి.కీ వోట్ వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన భీమిలి ప్రజలను కోరారు. ఆయన వెంకట అప్పారావు, కృష్ణ మరుపల్లి,రాము, అల్లిపిల్లి. కోదండ, మోదీ వెంకటేష్ (బాబులు), అల్లు.నరేంద్ర, అల్లిపిల్లి. కిశోర్ , మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెందుర్తిగెడ్డపై ఫ్యాన్ గాలివీస్తుంది



పరవాడ : పరవాడ మండలములో రోజురోజుకి అదీప్ రాజ్ కు ప్రజాఅదారణ పెరుగుతుంది.అడుగుఅడుగునా ప్రజలు అదీప్ కుపువ్వులుతో హరతులుతో స్వాగతము పలికారు. పెందుర్తి నియోజకవర్గ వైసిపిఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ మూడురోజుప్రచారము పెదముషిడివాడ, కన్నూరు, మంత్రి పాలెం, నక్కవానిపాలెం, లంకెలపాలెం, గ్రామాల్లోప్రచారము కొన సాగించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లి వైసిపి ఎంపి అభ్యర్థి డాక్టర్ సత్యవతిహజరైన్నారు. అనంతరము అమె మాట్లడుతూ అదీప్ రాజ్ యువకుడు, మంచి స్వభావముగలవ్యక్తి, విద్యావేత్తఅని,ఇటువంటివారికీ ఒక్కఅవకాశము ఇవ్వలనీ ఒటర్లను అభ్యర్దించారు.వైసిపి ఎమ్మేల్యే అభ్యర్థి అన్నంరెడ్డిఅదీప్ రాజ్ మాట్లడుతూ పెదముషిడివాడపంచాయితీ పరిదిలో చాలాసమస్యలు ఉన్నాయనీ,అసమస్యలు అన్నీజగన్ అన్న పాలన వస్తేసమస్యలు అన్నీతీరిపోతాయనీఅన్నారు. నవరాత్నలుతో రాష్టముఅభివృద్దిచెందితుందనీఅన్నారు. రాజన్నరాజ్యంజగన్ అన్నతోనే సాద్యపడతుందనీఅన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, జిల్లాప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, మండల వైసిపి అద్యక్షులు చుక్క రామునాయుడు,కిరణ్ చందు, కబడ్డి అప్పారావు, బండారు రామారావు, చల్లాకనకారావు ,వెన్నల సన్యాశిరావు, రమణమూర్తి, రమణ,సూరిబాబు,గణేష్ ,నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

## విజయభాను

### సంపాదకీయం

## పతనానికి చేరువలో ఐఎస్

ప్రపంచాన్ని దాదాపు ఐదేండ్ల పాటు కలవరపెట్టిన ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) పతనానికి చేరువ లో ఉన్నది. యూఫ్రేట్ నదీతీర ప్రాంతంలో, సిరియా తూర్పుభాగాన దాదాపు అర చదరపు కిలోమీటర్ వైశాల్యంలో ఇంకా కొందరు ఉగ్రవాదులు మిగిలి ఉన్నారు. బాఘౌజ్ అనే గ్రామాన్ని స్థావ రం చేసుకొని ఐఎస్ ఉగ్రవాదులు చివరిదశ ఆత్మరక్షణ పోరాటం చేస్తున్నారు. వీరిని చుట్టుముట్టిన కుర్దు సైనికులు దాడుల ద్వారా భయభ్రాంతులను చేస్తూ, మధ్యలో తెరిపి ఇస్తూ, లొంగిపోవడానికి అవకాశం కల్పిస్తున్నట్టు తాజా వార్తల వల్ల తెలుస్తున్నది. వేలాదిమంది సాధారణ పౌరులు ఈ ప్రాంతాన్ని విడిచిపెట్టారు. ఉగ్రవాదులతో పాటు ఇంకా కొందరు పౌరులు మిగిలి ఉన్నారు. ఐఎస్ పోరాటంలో పాల్గొనడానికని వచ్చి ఉగ్రవాదులను వివాహమాడిన మహిళలు, వారి పిల్లలు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. బాఘౌజ్‌ను వశం చేసుకుంటే, ఇక ఉగ్రవాదులు చెప్పుకుంటున్న ఇస్లామిక్ ఖాలీఫేట్ పూర్తిగా అంతమైనట్టే. అయితే ఇస్లామిక్ స్టేట్ అంతరించినంత మాత్రాన సమస్యలు తీరలేదు. ఐఎస్ ఉగ్రవా దం అవతరించడానికి దారితీసిన పరిస్థితులు ఇంకా ఉన్నాయి. దీంతో ఐఎస్ ఉగ్రవాదులు లొంగిపోయిన నేపథ్యంలో కొన్ని కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిని జాగ్రత్తగా పరిష్కరించుకోవలసి ఉన్నది. ఐఎస్ అవతరించడం, ప్రపంచదేశాలు దానిపై యుద్ధానికి దిగడం మొదలైన తర్వాత అనేక మంది ఉగ్రవాదులు మరణించారు. వేలాది మంది ఉగ్రవాదులు పట్టుబడ్డారు. ఇప్పుడు తుదిదశ పోరులో అనేకమంది మహిళలు బయటికి వస్తున్నారు. గత మూడురోజులుగా రోజుకు మూడు నాలుగు వేలమంది లొంగిపోతున్నారు.

వేలాదిమంది ఉగ్రవాదులు పట్టుబడటం, మరణించడం నిజమే. కానీ ఇంకా అనేకమంది ఉగ్రవాదుల జాడ తెలువడం లేదు. వీరంతా ఇతర దేశాల్లో చెల్లాచెదురుగా కూడా ఉండవచ్చు. ఆఫ్ఘనిస్థాన్, యెమెన్, నైజీరియా మొదలైన దేశాలలో వీరి ఉనికి స్పష్టంగా కనబడుతున్నది. ఎక్కడ రాజకీయ అనిశ్చితి ఉంటే దానిని ఉపయోగించుకోవడానికి ఉగ్రవాదులు ఎత్తుగడలు వేస్తున్నారు. ఐఎస్ నాయకుడు అబు బాకర్ అల్-బాగ్దాది మరణించాడా, బతికే ఉంటే ఎక్కడ ఉన్నాడనేది తెలువదు. ఐఎస్ పతనం ఉగ్రవాద కార్యకలాపాలను పెంచేదిగా ఉండకూడదు.

వీరిలో ఎక్కువగా మహిళలు. వారితోపాటు పిల్లలు కూడా ఉన్నారు. ఈ పట్టుబడిన లేదా లొంగిపోయినవా రంతా 40కి పైగా దేశాలనుంచి వచ్చినవారు. బందీలుగా ఉన్నప్పటికీ వీరు కరడుగట్టిన భావజాలంతో ఉన్నారు. వీరిని ఆయా దేశాలు స్వీకరించడానికి సిద్ధంగా లేవు. యూరప్ దేశాలు కూడా వీరిని స్వీకరించడానికి నిరాకరిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో వీరిపై విచారణ జరిపి శిక్షించడం అంత సులభం కాదు. మహిళలు పిల్ల ల విషయం కూడా సమస్యగానే ఉన్నది. ఆ తల్లుల పెంపకంలో పిల్లలు కూడా కరడుగట్టిన మతవాద భావజాలం పొందవచ్చు. దీర్ఘకాలికం గా వీరిని భరించేదెవరనే చర్చ ఇప్పటికే మొదలైంది. ఇస్లామిక్ స్టేట్ పతనమైనా, ఉగ్రవాద ప్రభావం తగ్గలేదు. ఐఎస్ అనేది స్వాభావికంగా ఉగ్రవాద సంస్థ. మొదటిదశలో నిద్రాణ బృందాలను ఏర్పాటుచేసుకొని అనేక విధ్వంసాలకు, మారణ హోమాలకు పాల్పడింది. ఇరాక్, సిరి యా దేశాలలో విస్తరించి ఖాలీఫేట్ ప్రకటించుకున్నది. వసూళ్లకు పాల్పడుతూ పోటీ ప్రభుత్వా న్ని నడిపి ప్రపంచాన్ని సవాల్ చేసింది. మళ్లా ఇరాక్‌లో భూ భాగం కోల్పోగానే ఆయా ప్రాంతంలో ఉగ్రవాద బృందాలకు స్వేచ్ఛా కార్యకలాపా లు సాగించుకోమని ఆదేశాలిచ్చింది. ఇప్పుడు ఆయా ముఠాలు అపహరణలకు, విధ్వంసాలకు పాల్పడుతున్నాయి. ఇప్పుడు సిరియాలో కూడా అదే పరిస్థితి ఏర్పడవచ్చు. వేలాదిమంది ఉగ్రవాదులు పట్టుబడటం, మరణించడం నిజమే. కానీ ఇంకా అనేకమంది ఉగ్రవాదుల జాడ తెలువ డం లేదు. వీరంతా ఇతర దేశాల్లో చెల్లాచెదురుగా కూడా ఉండవచ్చు. ఆఫ్ఘనిస్థాన్, యెమెన్, నైజీరియా మొదలైన దేశాలలో వీరి ఉనికి స్పష్టంగా కనబడుతున్నది.

ఎక్కడ రాజకీయ అనిశ్చితి ఉంటే దానిని ఉపయోగించుకోవడానికి ఉగ్రవాదులు ఎత్తుగడలు వేస్తున్నారు. ఐఎస్ నాయకుడు అబు బాకర్ అల్-బాగ్దాది మరణించాడా, బతికే ఉంటే ఎక్కడ ఉన్నాడనేది తెలువదు. ఐఎస్ పతనం ఉగ్రవాద కార్యకలాపాలను పెంచేదిగా ఉండకూడదు. ఐఎస్‌ను అంతమొందించడంలో చూపిన ఆసక్తి, ఉగ్రవాదాన్ని మొత్తంగా అంతం చేయడంలో చూపాలె. ఉగ్రవాదం అల్‌కాయిదాగా, ఆ తర్వాత ఐఎస్‌గా రూపాంతరం చెందడం యథాలాపంగా జరుగలేదు. పశ్చిమాసియాలో ప్రాబల్యం కోసం సాగిన ప్రచ్ఛన్న పోరాటం ఫలితం ఇది. సిరియాలో పాలకవ్యవస్థను మార్చాలనే అగ్రరాజ్య ప్రయత్నాలు మొదలైన తర్వాత మూడు లక్షల మందికిపైగా మరణించారు. దాదాపు డెబ్బయి లక్షల మంది నిర్వాసితులయ్యారు.

## రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వమే శ్రీరామరక్ష



విజయనగరం : రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వమే శ్రీరామరక్ష అని విజయనగరం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం అభ్యర్థి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు అన్నారు. శుక్రవారం తైక్వాండో ప్రసాద్ ఆధ్వర్యంలో 4, 5వార్డులకు చెందిన 100 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి అదితి గజపతిరాజు పార్టీకండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే స్థానిక బుచ్చన్నకోనేరు ప్రాంతా నికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యా లయానికి వచ్చి అదితి గజపతిరాజుకు మద్దతు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదితి గజపతిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కష్టంతో రాష్ట్రాన్ని ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేసారన్నారు. టిడిపికి కాకుండా ఎవరికి అధికారం కట్టబెట్టినా రాష్ట్రం పరిస్థితి అదోగతిపాలవుతుందన్నారు. రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీలో ప్రతీరోజు ఇతర పార్టీల నుండి నాయకులు చేరడం శు భపరిణామమన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐవిపిరాజు, డా.వి.ఎస్.ప్రసాద్, కర్రోతు వెంకటనర్సింగరావు, మద్దాల ముత్యాలరావు, కొంద్రు శ్రీను, మైలపల్లి పైడిరాజు, తోలాపి మోహనరావు, గోగుల రమేష్, పడగల శ్రీను తది తరులు పాల్గొన్నారు.

## రాజన్న రాజ్యం కావాలంటే జగన్‌ను సిఎం చేయాలి



మాట్లాడుతున్న డివి.సూర్యనారాయణరాజు

కోటవురట్ల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డివి. సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ మిగిలిన 11 రోజులు ప్రతి కార్యకర్త వైసిపి విజయ లక్ష్యంతో పని చేయాలని కోరారు. నవరత్నాలను విస్తృతంగా ప్రచారం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సీతబాబురాజు,మాజీ డిసిసిబి చైర్మన్ చంటిబాబురాజు, జెడ్‌పిటిసి సభ్యులు వెంకటలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు రాజులు నాయుడు, మండలంలో ఉన్న వైసిపి మాజీ సర్పంచ్‌లు, బూత్ కమిటీ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

## భీమిలి డివిజన్ 18,19,20 వార్డులలో టీడీపీ ప్రచారం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 18, 19 మరియు 20వ వార్డు లలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ముందుగా భీమిలి గంటస్థంభం ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ జెండాను డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మరియు సీనియర్ నాయకులు గాడు అప్పల నాయుడులు ఆవిష్కరించారు. భీమిలి అసెంబ్లీ అభ్యర్థి సబ్బం హరిని, విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ మతుకు మిల్లి శ్రీ భరత్ లను తెలుగుదేశం పార్టీ ఎన్నికల గుర్తు అయిన సైకిల్ గుర్తుపై ఓటుని వేసి అత్యధిక మెజారిటీతో గెలి పించాలని కోరారు. డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా మహిళలు చాలా ఆదరణ చూపిస్తున్నారని. ఈ కార్యక్రమం లో నాయుకులు జీ.నరేంద్ర,ఎం సత్యవ్రపసాద్, సన్యాసినాయుడు, పి.యోగి,కె. అప్పల నాయుడు, గిడుతూరి.శ్రీనివాసరావు, అప్పికొండ. నూకరాజు తదితరులుపాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి, వివేకనంద కాలనీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ధి ప్రచారం



విజయనగరం : విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకరి సతీష్ కుమార్ ఆర్ అండ్ బి జంక్షన్ నుండి వివేకానంద కాలనీలో పర్యటించారు. ఈ పర్యటనలో సతీష్‌కుమార్ స్థానికులతో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అనేకమైన సంక్షేమ పథకాలు ఏర్పాటుచేస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోపు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీ చేయడం జరుగు తుందన్నారు. అలాగే గ్రామాల్లోగానీ, వీధుల్లో ఉన్న సమస్యల పట్ల పనిచేస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో మీయొక్క అమూల్యమైన రెండు ఓట్లను కాంగ్రెస్‌హస్తంపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్దె వివాదానికి రాజకీయరంగు

- నన్ను ఎదుర్కోలేక నాపై ప్రత్యర్ధులు కుట్ర - గాజువాక వైకాపా అభ్యర్థి తిప్పలనాగిరెడ్డి



గాజువాక: జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తనకు విజయం తప్పదని తెలిసి, ప్రత్యర్థులు ఓర్వలేక తనపై అద్దె వివాదానికి రాజకీయరంగు పురిమి, తనపై బురదజల్లేందుకు కుట్రరాజకీయానికి తెరలేపారని గాజువాక వైకాపా అసెంబ్లీ అభ్యర్థి తిప్పలనాగిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిడీయా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం పెదగంట్యాడ నెలిముక్కు పీతల వీధిలో అద్దెవిషయంపై ఇంటియాజమానికి, అద్దెకు నివసిస్తువారికి వివాదం జరిగిందని అయితే ఆ వివాదంలో అద్దెకు నివసిస్తున్న మహిళపై ఇంటియాజమాని దాడికి పాల్పడ్డారని, ఈఘటనలో తనకు ప్రమేయం ఉందని ఓ ఛానల్, పత్రికలలో రావడం దారుణమని ఆందోళన వ్యక్తం చేసారు. ఆ ఛానల్, పత్రిక ఎప్పుడూ అధికార పార్టీకి కొమ్ముకాసేవని అందరికి తెలిసిన విషయమేనని అన్నారు. మీడియాలో బాధితురాలి బంధువు విధులు నిర్వహించడం, అంతేకాకుండా ప్రత్యర్థుల మనిషిగా వ్యవహరించి ఈ వివాధానికి మూల కారణం అయ్యినట్లు తెలిసిందని ఆవేదనలను వ్యక్తం చేసారు. జరగనున్నఎన్నికలలో తనకు ప్రజాభిమానం వెళ్ళువెత్తడంతో ప్రత్యర్థుల గుండెలలో రైళ్ళు పరుగెడుతున్నాయని దీంతో ఏమి చేయాలో పాలుపోక ఇటువంటి నీచరాజకీయాలకు ఒడుగడుతున్నారని మండిపడ్డారు. బాధితురాలు ఎవరో ఇంతవరకు నాకు తెలియదని, ఆ ఇంటి యజమాని కూడా తనకు తెలియదని, అయితే ఇంటియాజమాని తన సామాజిక వర్గం కావడంతో తనపై బురద జల్లేకార్యక్రమం చేస్తున్నారని వాపోయారు. ఇలా చేయడం వలన అధికార పార్టీ అభ్యర్థికి మేలు జరుగుతుందని అనుకుంటున్నారేమో, ఇది జరగని పని అని, దీన్ని గాజువాక ప్రజలు గమనిస్తున్నారని, గాజువాక ప్రజలు దీవెనెలు ఉన్నంతవరకు తనపై ఎవ్వరేమి చేసిన చెల్లవని రానున్న ఎన్నికలలో విజయ తప్పదని వివరించారు. బాధితురాలు భేషరతుగా క్షామాపన చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ నాయకులు మార్డపూడి పరదేశి, వైకాపా నాయకులు రెడ్డి జగాన్నాధం, సత్తిరామకృష్ణరెడ్డి, పల్లా చినతల్లి, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ మరియు వైస్సార్సీపీ రాష్ట కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు పరవాడ మండలం ,కన్నూరుపాలెం పంచాయతీలోని మడకపాలెంలో ఎన్నికల ప్రచారంలో గ్రామసభలో అందరిని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో పైల శ్రీనివాసరావు ,కోరుకొండ రమణ మున్నగు వారు పాల్గొన్నారు .

## వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో చేరికలు



విశాఖపట్నం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కె.కె.రాజు ఆధ్వర్యంలో 37 వార్డు అధ్యక్షులు బొడ్డేటి నాగు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ జుఇ సిటీ వైస్ ప్రెసిడెంట్, కనక మహాలక్ష్మి ట్రస్ట్ జుఇ చిర్ల సత్యనారాయణ రెడ్డి 100 మందితో కలిసి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యారు.

## గంటా శ్రీనివాసరావుకు కళింగ వైశ్యుల సంక్షేమ సంఘం మద్దతు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు పలు సంఘాల మద్దతు లభిస్తోంది. కంచరపాలెం , అక్కయ్యపాలెం లకు చెందిన కళింగ వైశ్య సంక్షేమ సంఘం మంత్రి గంటాకు మద్దతు ప్రకటించింది. సంఘానికి చెందిన నేతలు , విశ్వేశ్వరరావు ప్రసాద్ ల ఆధ్వర్యంలో మంత్రి గంటా శ్రీనివాసరావు ను ఆయన నివాసంలో కలిసి మంత్రికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమం కోసం ప్రణాళిక రూపొందించాలని కోరారు. మంత్రి గంటా శ్రీనివాసరావు వారి డిమాండ్లకు సాను కూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నేత కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



హెచ్ బి కాలనీ తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిఅక్కరమాని విజయనిర్మలా ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం హెచ్ బి కాలనీ కూడలిలోబహిరంగ సభలో పాల్గొన్న అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ పరిధిలో నీటి సమస్య అధికంగా ఉందని అదేవిధంగా నీటి సమస్య నేను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే తీరుస్తానని మాట ఇస్తున్నాను నేను మాటమీద నిలబడే వ్యక్తి అని ఆమె అన్నారు తూర్పు నియోజకవర్గంలో హత్య రాజకీయ నాయకులను ఇక్కడ నుంచి పంపించాలని ప్రజలంతా దీనికి సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నటుడు పృథ్వీరాజ్ జోగి నాయుడు మాజీ కార్పొరేటర్ నడింపల్లి కృష్ణరాజు వార్డు అధ్యక్షులు అప్పల గిరి గిరిబాబు మహిళా అధ్యక్షురాలు యువజన విభాగం అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎంవిపి కాలనీ సెక్టర్ 1లో రావాలి జగన్ కావాలి జగన్ అన్న నవరత్నాలు అనే ప్రచార కిట్టు ను విడుదల చేసిన తూర్పు నియోజకవర్గ అభ్యర్థి విజయనిర్మల గారు మరియు నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మరియు మాజీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు నియోజకవర్గం ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

### చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి చేరిన మాజీ ఎమ్మెల్యే ముత్యాలపాప

నర్సీపట్నం : నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయవాడలోని చంద్రబాబు నివాసం వద్ద పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు.



అనంతగిని మండలంలో లుంగపర్తి పంచాయతీ పరిధిలో మెట్టవలస పెద్దబిడ్డ పంచాయతీ మెడపర్తి, కొత్తకోలనీ గున్నమామిడి చెరకు మడత సీపీఎం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గంగరాజు జోన్ బాధ్యులు బుద్రయ్య, జె.భీమన్న కార్యకర్తలు, జె.సుబ్బరావు, బాలరాజు, డి.లక్షణారావు తదితరులు పాల్గొన్నారు

# మధురవాడ 4,5 వార్డులో భాజపా రోడ్ షో



మధురవాడ : మహా విశాఖ 4, 5 వార్డులో విశాఖ భాజపా ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి రోడ్ షోలో పాల్గొన్నారు ముందుగా పీఎంపాలెంలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భీమిలి భాజపా అభ్యర్థితో కలిసి ప్రచారం నిర్వహించారు. పీఎంపాలెం, బక్కన్న పాలెం, కొమ్మాది, మారికవలస, వైస్సార్ నగర్, మధుర వాడల మీదగా జరిగిన రోడ్ షోలో పురందేశ్వరి మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చామని అలాగే విశాఖ విమానా శ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చి దిద్దామని, బి ఎచ్ పి వి ని బి ఎచ్ ఈ ఎల్ లో విలీనం చేశామన్నారు, రాష్ట్రంలో చంద్రబాబు చెప్పేవన్నీ అబద్దాలేనని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేసారని దేశం తో పాటు రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కమలం గుర్తు పై వోట్ వేసి తమను గెలిపించాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రంలో వార్డ్ అధ్యక్షుడు రాంబాబు, ప్రమోద్ చక్రవర్తి, ఎం కే రాజు తదితరులు పాల్గొన్నారు,

# అధికారదాహంతో నీచరాజకీయాలు తగవు : తిప్పల నాగిరెడ్డి



గాజువాక:రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకోవటానికి కొన్నిరాజకీయ పార్టీలు తమ అనుకూలమీడియా ద్వారా తప్పుడు ప్రచారానికి తెరలేపుతున్నాయని గాజువాక వైసిపి అభ్యర్థి తిప్పల.నాగిరెడ్డి ఆరోపించారు.శుక్రవారం చినగంట్యాడ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాగంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా గాజువాక పెదగంట్యాడలో జనసేనపార్టీ అభిమానులపై వైసిపి కార్యకర్తలు దాడికి పాల్పడ్డారంటూ కొన్ని మీడియా చానెళ్లు,పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.ఇంటి అద్దె విష యంలో యజమానికి అద్దెకు ఉన్నవారికి మధ్య జరిగిన వివాదానికి రాజకీయ రంగుపులిమి లబ్దిపొందాలనే ఆలోచనతో తప్పుడు వార్తలను ప్రచురించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.సదరు వివాదంలో ఇంటి యజమాని కరడుకట్టిన బిజెపివాది కాగా ఆయనను వైసిపి కార్యకర్తగా చిత్రీకరిస్తూ వార్తలను ప్రచురించటం దారుణమని అన్నారు. నిజానికి వివాదంలోని ఇరు వర్గాలవారు తనకు పరిచయం లేన ప్పటికీ కేవలం ఇంటి యజమాని తమ సామాజిక వర్గానికి చెందిన వారు కావటంతో వైసిపి కార్యకర్తగా ముద్రవేసి నాటకాన్ని రక్తికట్టించే ప్రయత్నం చేశారని అసహనం వ్యక్తం చేశారు. నీచరాజకీయాలతో లబ్దిపొందాలని యోచిస్తున్న వారికి ప్రజలు తమ ఓటు ద్వారా బుద్దిచెప్పాలని కోరారు.కార్యక్రమంలో బాగంగా వైసిపి ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్థానిక వైసిపి నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను పాటించాలి



పెద్దాపురం : 2019 ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలను పాటించాలని పెద్దాపురం, జగ్గం పేట, కాకినాడ నగరం నియోజకవర్గాలకు కేంద్ర ఎన్నికల కమీషన్ నియమించిన ఈ జనరల్ అబ్జర్వరు వి.ఎ.దహియా కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ల ఉప సంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులతో నియోజకవర్గ ఆర్వో మరియు ఆర్డీ ఓ ఎన్.ఎస్.వి.బి. వసంత రాయుడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అబ్జర్వరు దహియా మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జగ్గంపేట, కాకినాడ నగరం, పెద్దాపురం నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వరుగా విధులు నిర్వర్తిస్తున్నానని నా సెల్ నెం.987 2603090 అని అభ్యర్థులకు తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో ఉప సంహరణ అనంతరం 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండ పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షిస్తుంటానని, వీటికి సంబంధిచిన సమస్యలు ఉంటే నియోజకవర్గ రిటర్నింగు అధికారికి గాని, అబ్జర్వరుగా నాకు గాని ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అబ్జర్వరు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికలకమీషన్ ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్ధం చేసిందని తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఆర్వో వసంతరాయుడు మాట్లాడుతూ పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు 28 లక్షలు వరకు ఖర్చు చేసుకోవచ్చని ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. ప్రచార వాహనాలకు తప్పనిసరిగా నియోజకవర్గ ఆర్వో అనుమతి పొంది ఉండాలన్నారు. అనుమతి ఇచ్చిన కాగితాన్ని ప్రచార వాహనానికి అతికించాలన్నారు. అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన ఎక్స్ పెండిచర్ అబ్జర్వరు ఆర్డీఓ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, ఎక్స్ పెండిచర్ రిజిష్టరులో వారు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం అసి స్టెంట్ రిటర్నింగు ఆఫీసర్ కె.గోపాలకృష్ణ, ఎక్స్ పెండీచర్ అబ్జర్వరు కె.సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీడీపీతో తెలుగువాడికి ఆత్మగౌరవం



అనకాపల్లి : తెలుగుదేశం పార్టీతోనే తెలుగువాడి ఆత్మగౌరవం నలుదిశల వ్యాపించిందని, అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 37 సంవత్సరాలు అయినా సందర్భంగా భీముని గుమ్మం జంక్షన్ లో శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పీలా గోవింద్ సత్యనారాయణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పేదవాడి ఆకలి కేకల నుండి పుట్టినది పేదవాడు సుఖ సంతోషాలతో ఉండేవిధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తినడానికి తిండి ఉండటానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట ఆనాడు ఎన్టీ రామారావు గారి ప్రవేశపెట్టారని అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అమలు చేస్తూ ఎన్టీఆర్ ఆశయాల్ని ప్రజల ముందుకు తీసుకువెళుతూ తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ జనరంజకంగా పాలన చేస్తున్నారని చెప్పారు 112 సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి కోటి 50 లక్షల మందికి అందే విధంగా చర్యలు తీసుకున్నారని మహిళా సాధికారత కోసం మగవారితో సమానంగా ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చి చి పావలా వడ్డీకే రుణాలు ఇస్తూ రుణ మాఫీ చేసి ప్రతి సంవత్సరం ప్రతి సభ్యుడు పదివేల రూపాయలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అలాగే 75 రూపాయల పెన్షన్ ఈరోజు 3000 రూపాయలు ఇచ్చే విధంగా 11 వర్గాలు వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళ డప్పు కళాకారులు హిజ్రాలు కళాకారులు కార్మికులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు చేనేత కార్మికులు అందరికీ పెన్షన్లు మంజూరు చేసి ఇ వారిని ఆదుకోవడం జరుగుతుంది మరొకసారి ఈనెల 11న జరిగే ఎన్నికల్లో దేశం పార్టీకి సైకిల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు రెండు కూడా వేసి ఇ అత్యధిక మెజార్టీతో గెలిపించి వలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నారాయణ రావు, మళ్లసురేంద్ర, కొణతాల వెంకటరావు, బోడి వెంకటరావు, కొణతాల నూకునాయుడు, కొణతాల రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు. సబ్బవరపు గణేష్ నరసింగరావు, రామకృష్ణ, శ్రీనివాసరావు, తిమ్మాపాత్రుని చక్రవర్తి, బుదిరెడ్డి చిన్న, గళ్లా నూకరాజు, పాల్గొన్నారు.

# యానాం చేరుకున్న పుదుచ్చేరి సీఎం, ఎంపీ, అభ్యర్థులు

## నేడు యానాంలో రోడ్డుషో

యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ఏకైక లోక్ సభ స్థానాన్ని కీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ వి వైద్యలింగం పోటీ చేస్తున్న విషయం విదితమే ఈ మేరకు శుక్రవారం రాత్రికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి నారాయణ స్వామి తో పాటు లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి వైద్యలింగంలు యానాం ప్రభుత్వ ఆతిథి గృహానికి చేరుకున్నారు శనివారం ఉదయం 7 గంటలకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు స్వగృహం వద్ద నుండి వేలాది మంది కార్యకర్తలతో రోడ్డు సో పారంభం కానుంది అనంతరం యానాం పురవీధుల్లో రోడ్స్ నిర్వహించనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు ఈ రోడ్డు సో వికాస్ కొలనీ మీదుగా పిల్లారాయ వీది పాత బస్సు టాండ్ కురసాంపేట నుండి సావిత్రి నగర్ వరకు అనంతరం మెట్ట కూరు కనకాల పేట భీమ్ నగర్ కొత్త పేట మీదుగా యాత్రా గార్డెన్ మంత్రి మల్లాడి ఇంటి వద్ద ముగుస్తుంది అన్నారు కొన్ని సెంటర్ వద్ద యానాం అబివృద్ధి ని ఉద్దేశించి మాట్లాడతారు అన్నారు ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయక నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు పాటు పడాలని పిలుపునిచ్చారు.

# విశేషంగా ఆకట్టుకున్న స్వీప్ కార్యక్రమం



విజయనగరం : సార్వత్రిక ఎన్నికల్లో అర్హులైన ప్రతీ ఒక్క ఓటరు ఓటు హక్కును విని యోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎం. హరిజవహర్‌లాల్ పిలుపు నిచ్చారు. శుక్రవారం పోలీస్ శిక్షణా కళాశాల మైదానంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై టార్గెట్ -90, ఓటు-90 లేదా విజయ నగరం-90 అనే కాన్సెప్ట్‌తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టి-90, ఏ-90, అశోక చక్రం రూపంలో విద్యార్థులు మహిళలు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీ-90, వి- 90, అశోక్ చక్రం, రూపంలో ఉన్న ప్రదర్శనను అద్భుతంగా డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. ఓటర్లను చైతన్య పర్చే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వినూత్నంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్ లాల్ విద్యార్థులు, మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై 15 కార్యక్రమాలను వినూత్నంగా చేసి ఓటర్లను చైతన్య పర్చుతున్నామని తెలిపారు. విజయనగరం జిల్లా శాంతియుత జిల్లాఅని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించనున్నామని చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకో వాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఓటర్లను చైతన్య పర్చడానికి పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 2019 ఎన్నికల్లో టార్గెట్-9 0, ఓటు-90, విజయనగరం-90 అనే నినాదంతో ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. విభిన్న ప్రతిభావంతులకు, వృద్దులకు, మహిళలకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 2304 పోలింగ్ కేంద్రాల్లో విభిన్న ప్రతిభావంతుల ఓటర్లకు ర్యాంపులు, ఒక్కో పోలింగ్ కేంద్రంకు ఒక వీల్చైర్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రంలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుం టున్నామని మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేశామని, విద్యుత్ సదుపాయాన్ని, ఫర్నీచర్ కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే మెటీరియలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. భారత దేశం అత్యంత ప్రజాస్వామ్యం గల దేశమని ప్రతీ ఒక్క ఓటరు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఎన్నికల్లో ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పదివేల మంది మహిళలు, విద్యార్థులచేత ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఉండే ఓటర్లను ఏప్రియల్ 11వ తేదీ నాటికి, ఎక్కడ ఎని చేస్తున్నా వారినైనా తీసుకొని వచ్చే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి పటిష్టమైన బందో బస్తును ఏర్పాటు చేశామని తెలిపారు.

# రాజకీయ పార్టీలన్నీ బాలలను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా సహకరించాలి

## సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం



విశాఖపట్నం: మండుతున్న ఎండలు, వచ్చే రోజులలో జరగనున్న వార్షిక పరీక్షలు, వారి మానసిక, శారీరక ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, బాలలను ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనకుండా వారిని అన్ని విధాలా రక్షించాల్సిన అవసరముందని, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం అన్ని రాజకీయ పార్టీలను అభ్యరి&థంచారు. అలాగే బాలల తల్లి దండ్రులు, ప్రభుత్వాధికారులు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని కోరారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గొండు శీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అన్ని రాజకీయ పార్టీల ప్రచారాల్లో పాల్గొంటున్న బాలల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయా వివరాలను సంబంధిత జిల్లాల ఫోరం కార్యవర్గాలు, ఆధారాలతో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, జిల్లా కలెక్టరఎలతో పాటు, అన్ని రాజకీయ పార్టీల దృష్టికి తీసుకువెళుతున్నాయన్నారు. పబ్లిసిటీల కోసం తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన వివిధ జిల్లాల్లో క్షతగాత్ర బాలలను అన్ని విధాలా ఆదరించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు 'విద్యార్థులను రాజకీయ పార్టీల సభలకు తీసుకురాకూడదు. అన్న నిబంధనకు కట్టుబడి వుండాలన్నారు. బాలలకు హక్కులున్నాయన్న విషయాన్ని ముందుగా దృష్టిలో పెట్టుకుని వారిని బంగారు బాటలో నడిపేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

# గర్భిణీలకు అంగన్వాడీలు తగిన సూచనలు అందజేయాలి

## ఏరియా ఆసుపత్రి వైద్యులు విజయశాంతి

నర్సీపట్నం : గర్భిణీలకు అంగన్వాడీ కార్యకర్తలు తగిన సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు అందజేయాలని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ జి.విజయశాంతి అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై గర్భిణీలు తీసుకొని జాగ్రత్తలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయశాంతి మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ఐరన్, కాల్షియం మాత్రల ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. గర్భిణీలు బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి విజయశాంతి

# మచ్చ లేని మనిషి మళ్ళ:ఉద్దా భాస్కర్

ములగాడ: రానున్న ఎన్నికల్లో జగన్ అన్న ముఖ్యమంత్రి అయితే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేస్తామని ఉద్దేశంతో జివిఎంసి 47 పరిధిలోగల శ్రీహరిపురం అశోక్ నగర్ బర్మా కాలనీ నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో శుక్రవారం ఉదయం వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఉద్దా భాస్కర రావు ఆధ్వర్యంలో వార్డుల్లో రోజు రోజుకి ప్రచారాన్ని ఉధృతం చేస్తూ సుడిగాలి పర్యటన చేశారు అనంతరం స్థానిక ప్రజలకు జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కరపత్రాలను అందజేసి వాటి గురించి వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇటువంటి అవినీతికి పాల్పడకుండా పార్టీకి ఎన్నో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిరు

# జనసేన పార్టీ కార్యాలయాలు ప్రారంభం



పరవాడ : రాష్టముఅభివృద్ధిచెందాలంటే జనసేన పార్టిఅదికారం లోకి రావాలనీ అనకాపల్లిజనసేన ఎంపి అభ్యర్ది చింతల పార్ధిసారధి,పెందుర్తిజనసేనఎమ్మెల్యే అభ్యరి ్ధచింతలపూడి వెంకటరామయ్యఅన్నారు. శుక్రవారము జివిఎంసి పరిదిలోగల లంకెలపాలెం,దేశపాత్రునిపాలెం పరిదిలో గల జనసేన పార్టికార్యలయాలును అతిథిలు చేతులుమీదగా ప్రారంభించారు. గండివానిపాలెం,కన్నూరు,మంత్రిపాలెం, లంకెల పాలెం, దేశపాత్రునిపాలెంలోగల యువకుల 200మంది జనసేన తీర్థము పుచ్చుకున్నారు.వీరికిపార్దసారది,వెంకట రామయ్య కండువాలుకప్పి పార్టిలోకి అహ్వానించారు.అనంతరము అతిథిలు మాట్లడుతూ కుల,మత,జాతి విబేదాలు లేని పార్టిజనసేనపార్టిఅని అన్నారు.ఎంతో మంది మేదావులు, విద్యావంతులు స్వచ్ఛందంగా ఈపార్టిలో జాయినఅవుతున్నారని అన్నారు. జనసేనపార్టి అధికారములోకి రావడము తథ్యమని ఈసందర్భంగా అయన అన్నారు. ఈకార్యక్రమంలో దుల ్లరామునాయుడు, సర్వసిద్ది సన్యాశిరాజు, మోటూరు సన్యాశి నాయుడు, బొద్దపుశ్రీనువాస్, కాశీవిశ్వనాదం, శివకృష్ణ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 13 వార్డులో ప్రచార ర్యాలీ



విశాఖపట్నం: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 13 వార్డు లో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార ర్యాల సీతమ్మపేట మెయిన్ రోడ్ లో గల దుర్గా గణపతి ఆలయ వద్ద మొదలయి, కనకమ్మవారి వీధి, శాంతిపురం, మధురానగర్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు . అధిక సంఖ్యలో మహిళలు యువకులతో బారి జనసందోహం మధ్య ర్యాలీ సాగింది. ఈ ప్రచార ర్యాలీ లో దారిలో అడుగడుగునా మహిళ హారతులు పట్టి స్వాగతం పలుకగా కొంతమంది సాలువాలు తో సన్మానం చేస్తూ, కొంత మంది పూల మాలతో సత్కరించి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మనందరి సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలంటే ఒక్కసారి మన జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేయాలని ప్రతి ఒక్కరూఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి మీ ప్రక్క వారికి చెప్పి ఓటు వేయించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కె.సత్యనారాయణ రాజు, నియోజకవర్గ పరిశీలకులు పక్కి దివాకర్, సనపల చంద్ర మౌళి, 13 వార్డు అధ్యక్షుడు సారిపల్లి గోవింద, శ్రీకృష్ణ యువజన సంఘ సభ్యులుతో పాటు రాష్ట్ర , సిటీ, పార్లమెంట్ నాయకులు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాత్రేనికోన లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం లో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచుస్థంభం సోని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి మంచి స్పందన లభించింది. ఈ ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోని మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ను గెలిపిస్తే నియోజకవర్గంతో పాటు ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి

**కాంగ్రెస్ ను గెలిపిస్తే రాష్ట్రానికే న్యాయం జరుగుతుంది**
**-కంచుస్థంభం సోని**

అవుతుందని,రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని తెలిపారు. అలాగే కాత్రేనికోన మండల గ్రామాల్లో గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేశారు.ముమ్మిడివరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోపూరి శ్రీనివాస కిరణ్ కాత్రేనికోన మండలంలో గెద్దనపల్లి దొంతికుర్రు కందికుప్ప పల్లంకుర్రు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.

ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి వివిధ ప్రాంతాల్లో ఆయన మాట్లాడారు ఈ ప్రచార కార్యక్రమంలో బ్లాక్ టు కాంగ్రెస్ అధ్యక్షులు సోనీ, తటవర్తివెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన జగన్‌కే సాధ్యం

## దక్షిణ నియోజకవర్గం శాసనసభ వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం: సుపరిపాలన జగన్‌కే సాధ్యం అని ద్రోణంరాజు అన్నారు. 15వ వార్డు దొండపర్తి, 22వ వ వార్డు రెల్లివీధి తదితర ప్రాంతాలలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు, లోక్‌సభ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ, సినీనటుడు పృథ్వీ, కృష్ణుడు, జోగి బ్రదర్స్‌లతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సార్లు ఈ నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా గెలిపించారని, వారి ఆశీస్సులు ఉన్నంతకాలం ఈ నియోజకవర్గంలో ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని అన్నారు. నేను శాసనసభ్యుడిగా నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించానన్నారు. అప్పుడు నా హయాంలో తప్ప ఇంతవరకు నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కానరావడం లేదని చెప్పారు. గతంలో నేను చేసిన అభివృద్ధిని చూసి నన్ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ డీవీకే రెడ్డి, 15వ వార్డు అధ్యక్షుడు సర్వేశ్వరరెడ్డి, తోనంగి శ్రీనివాసరెడ్డి, చిరంజీవి, భవానీ శంకర్, 22వ వార్డు అధ్యక్షుడు నొల్లు పోతుస్వామి, కోలా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే మోడీ తోనే సాధ్యం ప్రచారంలో బిళ్ళకుర్తి రామేశ్వర్ రెడ్డి



యు :కొత్తపల్లి: బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రామేశ్వర్ రెడ్డి ఎన్నికలు దగ్గర పడడంతో ప్రచార జోరును పెంచారు దీనిలో భాగంగా మండలంలోని శ్రీరాంపురం కోన పాప పేట రాయుడు వారిప్పుడు రమణక్కపేట గ్రామాల్లో తమ ప్రచారంతో ఈ ప్రచారంలో హలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మాల కొండయ్య తమతో పాటుగా ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రజలతో తో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కమలం గుర్తు పై ఓటేసి ప్రజల గెలిపించాలని కోరారు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితమైన హామీలతో ప్రజలను మోసం చేసిందని కేంద్ర నుంచి నిధులను రాష్ట్ర ప్రభుత్వం నిధులుగా చిత్రీకరిస్తూ ప్రచారం చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు ఈ కార్యక్రమంలో రమణ సుబ్రహ్మణ్యం, జిలకర్రసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 3,4,6 వార్డులలో టిడిపి ఎన్నికల ప్రచారం

అమలాపురం,: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అమలాపురం పట్టణంలోని 3,4,6 వార్డులలో రాష్ట్ర గాడ్డంగుల డైరెక్టర్ మెట్లరమణబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమానిక ముఖ్యఅతిధిగా పార్టమెంట్ అభ్యర్థి గంటి హారీష్ మాధూర్ పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలుసుకొని రెండుఓట్లు సైకిల్ గుర్తుపై వేసి తెలుగుదేశంపార్టిని గెలిపించి చంద్రబాబు నాయుడుని మళ్ళి ముఖ్యమంత్రి నిచేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పట్టణపార్టి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ,నల్లా స్వామి,యాళ్ళ నాగసతీష్,అల్లాడి సోంబాబు,చిల్లా జగదీశ్వరి, చిక్కాల సురేష్, పెచ్చెట్టి విజయలక్ష్మి,దున్నాల దుర్గ,వలవల శివరావు,బొణం అప్పారావు, నేదునూరు సావిత్రి,గందం శ్రీను,సిండి సాయిబాబా, భాస్కర్ల రామకృష్ణ,కర్రి దత్తుడు, ఆశెట్టి ఆదిబాబు,గోకరకొండ హరిబాబు, చింతలపూడి సత్తిబాబు,రేకపల్లి వరప్రసాద్,నల్లా మల్లి,నల్లా చిట్టిబాబు,దంగేటి విజయగౌరి,గంపల నాగలక్ష్మి,బండారు సత్యనారాయణ,కైరం తాతాలు,తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడవ వసంతంలోకి రాఘవేంద్ర

## రోగుల శ్రేయస్సే లక్ష్యంగా సేవల అభివృద్ధి
## రక్త పరీక్షకు ఇకపై ఒకటే శాంపిల్



కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంగా బాధ్యతలు చేపట్టిన డా.రాఘవేంద్ర రావు ముచ్చటగా మూడవ వసంతంలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధిని వివరించారు. శుక్రవారం ఉదయం ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పలు అంశాలను తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్న తమ నాయకుడు,జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.రాఘవేంద్ర రావును వివిధ విభాగాల వైద్య నిపుణులు, నర్సింగ్ హెడ్స్, రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహాలక్ష్మి, పలువురు ఆయన చాంబర్లో కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దాంతో ఆసుపత్రి అంతా సందడిగా నిండిపోయింది.అభివృద్ధి విషయంలో పలు విమర్శలను, పలు పొగడ్తలను తాను ఎదుర్కొన్నానని డా.రాఘువేంద్ర రావు తెలిపారు. అయినా తన పని తాను చేసుకుంటూ వెళ్లానని నిగర్వంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కార్తికేయ మిశ్రా సహకారంతో ప్రభుత్వ ఆస్పత్రిలో ని రోగులకు అందించే సేవలలో నాణ్యతను పెంచుతున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి రక్త పరీక్షల విషయంలో కేవలం ఒక్క శాంపిల్ మాత్రమే తీసుకోవడం ద్వారా ఐదారు రకాల పరీక్షలను ఒకేసారి వేరు వేరు చోట్ల నిర్వహించి వారి రిపోర్టులను అదే రోజు మధ్యాహ్నంలోగా రోగులకు అందించడమే లక్ష్యంగా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన మార్గదర్శకాలను అందించేందుకు ఫ్రంట్ డెస్క్ మేనేజ్మెంట్ పేరిట రిసెప్షన్ కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దానివల్ల రోగి తన సహాయం కోసం ఎవరిని కలవాలో ఏ వైద్యం పొందాలో త్వరితగతిన తెలుసుకోగలుగుతారన్నారు. దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఆసుపత్రి నీటి వ్యర్థాల శుభ్రత కోసం ప్రత్యేక ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో వాష్‌రూంతో సహా పరిశుభ్రంగా ఉండేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఆస్పత్రిలో ప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అదే సమయంలో పుట్టిన బిడ్డకు వెంటనే జనన ధ్రువీకరణ పత్రాన్ని అందజేయగలుగు తున్నామన్నారు. ఒకవేళ వెంటనే బిడ్డకు పేరు పెట్టినట్లయితే ఆధార్ కార్డును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రిలో సంభవించే ప్రమాద మరణాలు, సాధారణ మరణాలకు సంబంధించి మరణ ధ్రువీకరణ పత్రాలనుకూడా వెంటనే మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలను భయ భ్రాంతులను చేసే సైన్ఫూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు జీజీహెచ్‌లోనే నిర్వహిస్తున్నట్టు చెప్పారుఅందరి సహకారంతో రోగులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేస్తానని డా.రాఘువేంద్ర వావు అన్నారు..

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహి ంచారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కోంపెల్ల. మూర్తికుచిబోట్ల. ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి. జగన్నాధరావు,పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు మరియు ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

## సత్యదేవుని హుండీ ఆదాయము

# 40 రోజులకు రూ.1 కోటి 57 లక్షలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు శుక్రవారం నిర్వహించారు.గడచిన 40 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.1,57,14,487/-( ఒక కోటి,యాభై ఏడు లక్షల, పద్నాలుగు వేల,నాలుగు వందల ఎనభై ఏడు రూపాయలు) రాగా బంగారం 263 గ్రాములు,వెండి 1కేజీ 55 గ్రాములు,యుఎస్‌ఏ కరెన్సీ 133 డాలర్లు,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్135 దిర్హమ్స్,సింగపూర్ 19 డాలర్లు,ఆస్ట్రేలియా 30 డాలర్లు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ 77బేసియా,సౌదీ అరేబియన్ మౌంట్రీ ఏజెన్సీ 2 రియాల్స్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కొవైట్ 1 దినార్ మరియు రద్దయిన కరెన్సీ రూ.29,000/- లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు ,ఛైర్మెన్ ఐవి.రోహిత్, ఏసి.ఈరంకి.జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు, పాలకమండలి సభ్యులు, దేవస్థానం అధికారులు,సిబ్బంది, పురోహితులు, అర్చకులు,నాయీ బ్రాహ్మణులు,శ్రీవారి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి రాకతో వేగం పెరిగే సైకిల్

యు: కొత్తపల్లి: కొత్తపల్లి మండలం లో ప్రప్రధమంగా మండల ప్రెసిడెంట్ ని ఎన్నుకునే ప్రక్రియలో రావు సూర్యప్రకాశరావు అనే రాంబాబు తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

ఐదు సంవత్సరాల కాలపరిమితి అనంతరం రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు తను రాజకీయాలకు దూరం అయిన తర్వాత తన అభిమానులు అసంతృప్తి నిండుకుంది.

మండలంలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు అనూహ్యంగా శుక్రవారం తెలుగుదేశం జెండా పట్టుకుని తన స్వగ్రామం వాకతిప్ప గ్రామంలో పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వర్మ కి కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కి మద్దతుగా ప్రచారం చేపట్టారు ఈ కార్యక్రమంలో రావు సూర్యప్రకాశరావు అనే రాంబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రారంభించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉన్నానని కేవలం రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే తెలుగుదేశం తోనే సాధ్యమని వృద్ధులకు వితంతువులకు రెండు వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం అని ఇలాంటి ఎన్నో రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను పెట్టి అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని ప్రతి ఒక్కరు రెండు ఓట్లను సైకిల్ గుర్తు పై వేసి పెంచాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రావు మాధవరావు, రావు అక్షయ్, తొండంగి సురేష్, గుండా అప్పారావు , కాకి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రేస్ తోనే అభివృద్ది సాద్యం-కంబాల రాజువర్ధన్



రాజాం: కాంగ్రేస్ తోనే అభివృద్ది సాద్యం ఆని రాజాం నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి కంబాల రాజు వర్ధన్ అన్నారు. శుక్రవారం రాజాం నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి కంబాల రాజు వర్ధన్ విజయనగరం పార్లమెంటు అభ్యర్థి ఎడ్ల ఆదిరాజు విస్త ృత ప్రచారం చేశారు కాంగ్రేస్ వస్తేనే అభివ ృద్ధి సాధ్యమని ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని అన్నారు అందరూ కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు రాజాం నగర పంచాయతీ పరిధిలోని చాకలి వీధి మరియు ప్రధాన రహదారిపై ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరి సమస్యలను తీర్చే విధంగా క ృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# దాట్ల బుచ్చిబాబు ఎన్నికల ప్రచారం



కాత్రేనికోన : కాత్రేనికోన మండలం లో శుక్రవారం ప్రధాన గేటు సెంటర్,మార్కెట్ సెంటర్, వెంకమ్మ చెరువు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని బుచ్చిబాబు గేటు సెంటర్ లో ప్రజలకు వివరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు నాగిడి నాగేశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు నాయకులు మోకా ఆనంద్ సాగర్, మేకల మీరా సాహెబ్, ఆకాశం శ్రీనివాస్, దండుప్రోలు సత్యం, విత్తనాల బుజ్జి, రాజు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 31న కాకినాడ స్మార్ట్ సిటీ రన్

## భాద్యతగా ఆలోచించు... నైతికతతో ఓటు వెయ్యి

కాకినాడ: భాద్యతగా ఆలోచించు...నైతికతతో ఓటు వెయ్యి అనే నినాదంతో కాకినాడ స్మార్ట్ సిటి రన్ ఈనెల 31న కాకినాడ బీచ్‌లో నిర్వహిచనున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని... అష్టైశ్వర్యాలలో కూడా ఆరోగ్యంమే అతి ముఖ్యమైనదని వ్యాయామంతోనే ఆరోగ్యం ఉందని వ్యాయామం యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోనికి తీసుకెళ్ళేందుకు ఈ కాకినాడ స్మార్ట్‌సిటీ రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.అత్యుత్తమ జాతీయ ప్రమాణాలతో నిర్వహించబడే ఈ రన్ 3విభాగాలుగా విభజించడం జరిగింది. ఈరన్ ఉదయం6.30ని॥లకు 3కెరన్, 6.15ని॥లకు, 5కెరన్,6గం॥లకు10కె రన్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. కాకినాడ సీపోర్టు,ఓఎన్‌జీసీ,జీఆర్‌టి గ్రాండ్,దేవి ఫిషరీష్,రిలయన్స్ సంస్థల సౌజన్యంతో నిర్వహించే ఈ రన్ కాకినాడ ఎన్టీఆర్ బీచ్ నుండి ఉప్పాడవైపు సాగుతుందన్నారు.నేడు ఈ రన్‌లో పాల్గొనే వారికి జిఆర్‌టీ గ్రాండ్‌లో టీ షర్టులు అందిచడం జరుగుతందన్నారు.అలాగే మరిన్ని వివరాలకు80088 20088,75759 84333 నెంబర్లను సంప్రదించవచ్చును.

## పట్టణంలో జనసేనకుల కవాత్
## మార్పుకై పాటుపడుతున్న జనసేనకులు



అమలాపురం : అమలాపురం పట్టణంలో జనసేన పార్టమెంట్ అభ్యర్థి డి.ఎం.ఆర్ శేఖర్,అసెంబ్లీ అభ్యర్థి శెట్టిబత్తుల రాజబాబుల ఆధ్వర్యంలో అమలాపురం పట్టణంలో జనసైనికులు, సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంటు జనసేన పార్టీ అభ్యర్థి డిఎంఆర్‌శేఖర్ మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో మార్పును కోరుతూ జనసేనాని జనసేన పార్టీ స్థాపించారని తెలిపారు. పవన్‌కళ్యాణ్ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలిపేందుకే తాను జనసేన పార్టీలో చేరానని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నా, అవినీతిరహిత పాలన అందించాలన్నా పవన్‌కళ్యాణ్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ అభ్యర్థులను విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అమలాపురం గడియారస్థంభం సెంటర్‌నుండి ప్రారంభమైన కవాతు ముమ్మిడివరం గేటుసెంటర్ మీదుగా మహిపాల వీధి నుండి గారపాటి వీధి నుడి దుడ్డువారి అగ్రహారం మెయిన్ రోడ్డు చేరుకుని అక్కడి నుండినల్లవంతెన మీదుగా పార్టీ కార్యాలయానికి చేరుకుంది. కవాతు ప్రదర్శనలో వందలాది మంది జనసైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి శెట్టిబత్తుల రాజబాబు, అమలాపురంపార్లమెంటరీ జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు ఆర్డీఎస్‌ప్రసాద్, సూదాచిన్న, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## మంత్రి గంటాను కలిసిన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ .... సూర్య

విశాఖపట్నం: రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావును రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య ఎంవిపి కాలనీ లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు , ఆనంద సూర్య పలు అంశాలపై చర్చించారు. తాను టీడీపీ మద్దతు ఇస్తూ రూపొందించిన కరపత్రం గురించి మంత్రి కి సూర్య వివరించారు. ఈ సందర్భంగా ఆనంద్ సూర్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మంత్రి గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నేత కాశీ విశ్వనాథం , కార్పొరేషన్ సభ్యుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావుకు మర్చంట్స్ అసోసియేషన్..... మద్దతు

విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు కు అక్కయ్యపాలెం మర్చంట్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జీవీఎంసీ 31వార్డు లోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మంత్రి గంటా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం అప్పారావు, దాడి రామదాసు తో పాటు కార్యవర్గ సభ్యులు మంత్రి గంటాకు మద్దతిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నేత కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## గంటాకు,దళిత సంఘాల......మద్దతు

విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావుకు ఉత్తర నియోజకవర్గ దళిత సంఘాలు మద్దతు ప్రకటించాయి. ద్వారకా నగర్ లోని పౌర గ్రంథాలయంలో ఉత్తర నియోజకవర్గ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశానికి విచ్చేసిన శ్రీనివాసరావుకు ఘన స్వాగతం లభించింది. సమావేశ ప్రాంగణమంతా పండగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు. దళితులకు రాజకీయ పదవులను ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు.ప్రస్తుత ఎన్నికలు నీతికి అవినీతికి మధ్య జరుగుతున్నవని అన్నారు. నలభై సంవత్సరాల మచ్చలేని వ్యక్తిత్వం చంద్రబాబు ది ఐతే,16 నెలల జైలు జీవితం , 31 కేసుల్లో ప్రథమ ముద్దాయి స్థానం జగన్ ది అని గంటా అన్నారు. కాబట్టి విజ్ఞులైన ప్రజలు చంద్రబాబుని గెలిపించడం చారిత్రాత్మిక అవసరమని పేర్కొన్నారు. లోటు బడ్జెట్ లో కూడా చంద్రబాబు అభివృద్ధిని, సంక్షేమాన్ని విస్మరించకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని, 200 పింఛను 2 వేలుచేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అన్ని సమస్యలను తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులందరికీ ఇళ్లను కేటాయిస్తామని తెలిపారు. మళ్లీ చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ దళిత నేత పెద్దాడ రమణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని దళితులంతా మంత్రి గంటాకు మద్దతిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గంటా శ్రీనివాసరావు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దళిత మహిళలు, యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి గంటా శ్రీనివాసరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అప్పలరాజు, దళిత నేత ఆదినారాయణ,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, పలు దళిత సంఘాల ,నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### టిడిపి ఎన్నికల ప్రచార రథాలు ప్రారంభం

విజయనగరం : తెలుగుదేశం పార్టీ ప్రచార రథాలను మాజీ కేంద్ర మంత్రి, ఎంపి అశోక్‌గజపతిరాజు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. వాజీ కేబుల్ అధినేత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12 ప్రచార రథాలు విజయనగరం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తాయి. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ ఇప్పటికే ప్రజల్లో ఎవరికి ఓటేయాలి అనే విషయంపై పూర్తి అవగాహన వచ్చిందన్నారు. ఇంకా పూర్తిస్థాయిలో ప్రచారం జరగని కొన్ని ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు ఈ వాహనాలను వాజీ శ్రీనివాసరావు ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రాష్ట్రంలో మరోసారి ప్రజలు టిడిపికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రం టిడిపి పాలనలోనే మరింత అభివృద్ధి చెందుతుందని అశోక్‌గజపతిరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాజి కేబుల్ ఎండి శ్రీనివాసరావు, టిడిపి జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, పార్టీ నాయకులు ఎస్ఎన్ఎం రాజు, బొద్దల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చంద్రబాబునాయుడు రోడ్ షోను విజయవంతం చెయ్యండి

రాజాం: రాజాం అంబేద్కర్ కూడలి లో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ షో ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళిమోహన్ పిలుపునిచ్చారు.ఈ నెల 30 వతేది శనివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ షో కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని రోడ్ షో ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 31న మోడల్ పాఠశాల ప్రవేశాలకు పరీక్ష

నర్సీపట్నం: మార్చి 31 న జరగబోయే ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్షకు మూడు పరీక్షా కేంద్రాలు కేటాయించడం జరిగింది వేములపూడి మోడల్ స్కూల్, ఎ, బి సెటర్లు ఆదర్శ పాఠశాల నందు, సి సెంటర్ వేములపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించబడునని పాఠశాల ప్రిన్సిపాల్ కె.సత్యసునీల్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఉంటుందన్నారు. కావున విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష బ్లూ లేదా బ్లాక్ పెన్నుతో రాయాలన్నారు.

# లోకేష్ పర్యటన విజయవంతం చేయండి

### జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ

రాజోలు : తూర్పుగోదావరి జిల్లాలో ఈ నెల 28వ తేదీన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, పంచాయితీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహించనున్న ఎన్నికల ప్రచార పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ పిలుపునిచ్చారు. బుధవారం నాడు రాజోలులో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెదేపా పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. చంద్రబాబు బాటలోనే లోకేష్ సైతం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి, ఆర్థిక పురోగతికి బాటలు వేస్తున్నారని, పంచాయితీరాజ్ మంత్రి రాష్ట్రంలో మునుపెన్నడూ లేని రీతిలో గ్రామసీమల ప్రగతికి ఆయన బాటలు వేశారని కొనియాడారు. లోకేష్ పర్యటనకు తెలుగు యువత కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరంలోను, రాజోలు నియోజకవర్గం మలికిపురంలోను, పి. గన్నవరం నియోజకవర్గం పి. గన్నవరం సెంటర్‌లోను ఎన్నికల ప్రచార సభల్లో లోకేష్ పాల్గొంటారని, పి. గన్నవరం నుండి అమలాపురం వరకూ గురువారం రాత్రి భారీ రోడ్‌షో ఉంటుందని, తెలుగుయువత కార్యకర్తలు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వెంకట రమణ కోరారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు 39 మంది విద్యార్థులు ఎంపిక



నర్సీపట్నం: ఎన్ఎంఎంఎస్ నేషనల్ నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో వేములపూడి మోడల్ స్కూల్‌కి చెందిన 39 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కె.సత్యసునీల్ తెలిపారు.

శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వీరికి ఏడాదికి 12 వేల చొప్పున ఐదు సంవత్సరాలు ఉపకార వేతనాన్ని పొందుతారన్నారు. ఎం.గంగతల్లి, కె.హేమేశ్వర్, ఎం.దుర్గాప్రసాద్, కె.చాందిని, సిహెచ్.రామలక్ష్మి, జి.వరప్రసాద్, .పి.వెంకటేష్, ఆర్. వంశీకృష్ణ, పి.అచ్యుత, ఎస్. షరిష్మా, బి. లికిత, ఎస్. తనుశ్రీ, జి. వర్ధన్, ఆర్. భానుప్రకాష్, పి. యశస్విని, ఎం. భారతి, బి. బాల చందర్, ఎస్. జోష్నా, జి. గుణశ్యాం, కె. నీలిమ, ఎస్. రాంగణేష్, ఆర్. తేజశ్రీ వల్లి, సిహెచ్. శ్రీమాధురి, పి.మంజు, కె.పూర్ణ, ఆర్. గౌతమి, ఇ.జనని, ఎస్.కావ్యలికిత, రూప దేవి, జి. జేమ్స్, జి. హడ్సన్, ఇ.రమ్య, డి.పవిత్ర, టి.యువ కిరణ్, ప్రదీప్, ఎం.సతీష్, పి.మౌనిక, ఆర్.బానుహేమంత్, కె తేజస్విని ఎంపికయ్యారన్నారు. వీరిని ప్రిన్సిపాల్ కె. సత్య సునీల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# పతులు గెలుపు కోసం సతీమనులు ప్రచారం

### ఎంపీ అభ్యర్థి ఆనంద్ కుమార్ సతీమని వరలక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల సతీమని మహాలక్ష్మి



యలమంచిలి, తమ భర్తలు గెలుపు కొసం తమ వంతు సహకారం అంది స్తామని సతిమనులు ఎన్నికల ప్రచారంలో దిగి యలమంచిలి పట్టణంలో పలు వార్డులలో సుడి గాలి పర్యటన నిర్వహించారు.

యలమంచిలి మున్సిపాల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అద్వర్యంలో మున్సిపాల్ కౌన్సిలర్‌లతో పాటు అభ్యర్థుల భార్యలు కూడా ఎన్నికల ప్రచారంలోకి దిగడంతో ఓటర్లు నిరాజనాలు పట్టారు. మున్సిపాలిటిలో ధర్మవరం, మాదిగపెట, వీధిలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎంపీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమని ఆడారి వరలక్ష్మి ఈ రోజు ఎన్నికల ప్రచారంలోకి దిగడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు ఇంటింటికి వెళ్లి సైకిలు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటితో గెలిపించాలని ఓటర్లును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, టీడీపీ నాయకులు ఆడారి వెంకట్, పిట్టా శ్రీను, మల్లకన్నారావు, మల్ల కొండబాబు, ఆడారి రమణ, నగిరెడ్డి కాసులు, కొఠారు శ్రీరాములు, సుందరపు బాబ్జి, కౌన్సిలరులు బొడ్డెడ చంద్రరావు, మల్ల శైలజ, పిళ్లా హైమావతి దిగుమర్తి సత్యవతి, బొదెపు అదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# జనంలోకి జనసేన ప్రచారం

### సుందరపు సుడిగాలి పర్యటణ



యలమంచిలి, యలమంచిలి నియోజకవర్గం లో జనసేన పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది. నాలుగు మండలాలో ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ తన కటుంబ సభ్యులు జనసైనికులని వెంటపెంటుకొని ప్రచారంలో వేడి పుట్టిస్తున్నారు. గురువారం రాత్రి యలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డులో గల సాపులకు తిరిగి వ్యాపరస్తులను గ్లాస్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని విజయ్‌కుమార్ ఓటర్లను అభ్యర్ధించారు. ఈ ప్రచారంలో రోడ్డు ప్రక్కన గల పాస్ట్ పుడ్ సెంటర్ వద్దకు వెలి పనివారిని పలకరిస్తు వారి పనిలోని విజయ్‌కుమార్ బాగస్వామి కావడం చూపరలను అకట్టుకొంది. ఈ కార్యక్రమంలో బాగంగా కాయకూరల మార్కెట్, పూల మార్కెట్ వ్యాపరస్తులను కలుస్తు తమ ప్రచారాని ముందుకు సాగించారు. అనంతరం మండలంలో సోమన్నపాలెం, మరిబంద, లైనుకొత్తూరు, గ్రామాల్లో ఎన్నికల పర్యటన నిర్వహించారు, ఈ పర్యటనలో సుందరపు తండ్రి సుందరపు సత్యనారాయణ, సోదరుడు సతీష్‌కుమార్, జనసేన నాయకులు బొద్దపు శ్రీను, లవుడు లోవరాజు, అన్నం బాబుజీ, పైలరామునాయుడు, అనుసూరి కృష్ణ, సుందరపు సత్యవతి, రవి, అనపర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అండగా ఉంటా : అదితి గజపతిరాజు

విజయనగరం : ప్రజలందరూ ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ, అందరికీ అండగా ఉంటానని విజయనగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 20, 21వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అదితి విజయలక్ష్మి గజపతిరాజుకు ప్రజలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. ప్రతీ ఇంటివద్ద విజయతిలకం దిద్ది ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ గత ఐదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. అభివృద్ధికి చిరునామాగా మారిన తెలుగుదేశం పార్టీని మళ్లీ గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు టిడిపి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎంపీగా తన తండ్రి అశోక్‌గజపతిరాజును, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మాజీమున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు ఐవిపి రాజు, డా.వి.ఎస్.ప్రసాద్, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాధ్, ఎస్ఎన్ఎం రాజు, కర్రోతు వెంకటనర్సింగరావు, 21వ వార్డు కౌన్సిలర్ గేదెల ఆదిబాబు, పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, గోగుల రమేష్, కుటుంబరావు, మైలపల్లి పైడిరాజు, కొండ్రు శ్రీను, ముద్దాడ చంద్రశేఖర్, బొబ్బాది త్రినాధ్, ఎస్‌కెఎం భాషా, మద్దాల ముత్యాలరావు, తోలాపి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి రాజీనామా.... టీడీపీలో చేరిక



విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ ను ప్రగతి పథంలో నడిపే శక్తి ముఖ్యమంత్రి బాబు నాయుడు కె ఉన్నదని విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని జీవీఎంసీ 32, వార్డు చెందిన బిజెపి పార్టీ నేతలు , మహిళా నేతలు, కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లో జాయిన్ అయ్యారు.

32వ వార్డు కు చెందిన బిజెపి వార్డు అధ్యక్షుడు ఎం. సత్తిబాబు ఆధ్వర్యంలో 2 వేల మందికి 80 అడుగుల రోడ్డులో నిర్వహించిన ఎన్నికల సభలో ,మంత్రి గంటా శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన సత్క మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో జాయిన్ కావడం ఎంతో సంతోషం గా ఉందని అన్నారు నీతి నిజాయితీలు గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు తనతో పాటు బిజెపి వార్డ్ కమిటీ మొత్తం బిజెపికి రాజీనామా చేసిందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవసరం ఎంతో ఉందని, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధిగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 17 వేల కోట్ల లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు తన అనుభవంతో అభివృద్ధి బాట పట్టించారని తెలిపారు. టిడిపి హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయన్నారు . కాంగ్రెస్ హయాంలో మూడు రకాల పింఛన్లు ఉంటే వాటిని 13 రకాల కు పెంచిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. 45 సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు అని, జగన్ కు కేవలం జైల్లో అనుభవమే ఉన్నదని జగన్ను ఎద్దేవా చేశారు. టిడిపి నేత పి ఎల్ ఎన్ పట్నాయక్ మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు వ్యక్తిత్వం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఉత్తర నియోజకవర్గం లో శ్రీనివాస రావు విజయం ఖాయమన్నారు. ఉత్తర నియోజకవర్గం లో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిని, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత మాజీ కార్పొరేటర్ ప్రసాద్, పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, కన్నప్పుడు, వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు, పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## జనసేన తోనే రాష్ట్రాభివృద్ధి- డా.ముచ్చ.శ్రీనివాసరావు



రాజాం:జనసేన తోనే రాష్ట్రాభివ ృద్ధి అని డా.మచ్చు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రాజాం నియోజకవర్గం రేగిడి మండలం లో చిన్న శిర్లం,పెద్ద శిర్లం, అంబడివెంకటపురం, పోరం, ఉనుకురు పలు గ్రామాల్లో పర్యటించారు. డా.ముచ్చ. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు రక్షణ భరోసా పథకం కింద 60ఏళ్ళ పై బడిన వారికి రూ.5 వేల పింఛన్, రైతులకు గిట్టుబాటు ధర కల్పన,కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య,విద్యార్థులకు వసతి గృహాలు, విద్యార్థులకు స్కూల్ కాలేజీలలో డొక్కా సీతమ్మ క్యాంటీన్లు, ప్రతి మండలంలో 30 పడకల ఆసుపత్రులు చేస్తామని తెలిపారు., ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆరోగ్య భీమా , గృహిణీలకు ఉచితంగా గ్యాస్ సిలెండర్లు ఇస్తామని, రేషన్ కు బదులుగా మహిళలు ఖాతాలో రూ.2500 నుంచి 3500 వరకు జమ చేస్తామని చెప్పారు. ప్రజలందరూ ఆశీర్వదించలని గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉర్లాపు.పోలరాజు(యు.పి.రాజు), వర్కింగ్ కమిటీ సభ్యులు జరజపు.శ్రీధర్ మరియు రవి,సత్యనారాయణ, నాగరాజు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళా సంఘాల అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న : ఆర్ పీ లు

ములగాడ: పసుపు కుంకుమ పేరుతో మహిళలకు ఇస్తున్న పథకాల్లో కూడా ఈ ఆర్ పీ లు చేతివాటం చూపిస్తున్నారని ఆరోపణలు మెండుగా వినబడుతున్నాయి ముఖ్యంగా ఎక్కడ ఉన్న ఐదు వార్డులో ఆర్ పి లు ఒకరని మించే విధంగా ఒకరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి ఇందులో భాగంగానే 49 వ వార్డు లో ఆర్ పి ల అజమాయిషీ విపరీతంగా పెరిగిపోయింది ఇక్కడ ఉన్న డ్వాక్రా మహిళా గ్రూపులు సుమారు 100 గ్రూపులు వరకు ఉన్నాయి దీనిలో 30 గ్రూపులు గాను ఒక ఆర్ పి ని నియమిస్తూ గ్రూప్ యొక్క లావాదేవీలు చూసే పని ఆర్ పి ఒక్కరికే చెందుతుంది ఇదే అదునుగా తీసుకుని ఈ ఆర్ పి లు ప్రతి విషయంలో కూడా తమకు ఏమిటి అంటూ అక్రమ వసువులకు పాల్పడుతూ చేతికందింది దోచుకుంటున్నారు ఈ విషయమై గతంలో ఉన్నత అధికారులు సీఈవో లను ఆర్ పి లను పిలిపించి ఇది మంచి పద్ధతి కాదు అంటూ సంక్షేమ పథకాల్లో మహిళలకు ఇస్తున్న ప్రోత్సాహాన్ని అలుసుగా తీసుకుని ఎలాగా అక్రమాలకు పాల్పడడం సరికాదని గతంలో సి ఓ లను హాబీలను హెచ్చరించడం జరిగింది అయినా కూడా మీలో మార్పు రాకపోవడంతో యధావిధిగా ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతుండటంతో పలువురు డ్వాక్రా మహిళ సంఘాల సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా రానున్న ఎన్నికల్లో కీలకంగా మారుతున్న డ్వాక్రా మహిళా సంఘాలకు తెలుగుదేశం నాయకులు మంతనాలు జరుపుతూ ఆర్ పి లను సూత్రధారులుగా నియమిస్తూ ఓట్ల కోసం నోట్లతో గాలం వేసే ప్రక్రియను చేపట్టడంతో ఈ ఆర్ పి లకు ప్రత్యేక స్థానం కల్పించడంతో వీరి వద్ద నుంచే ఓటుకు నోటు సరఫరా జరుగుతుండడంతో వీరు హవా మరింత పెచ్చుమీరి పోతుంది అన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి ఇది ఇలా ఉంటే పసుపు కుంకం పేరుతో మూడు విడతలుగా ఇచ్చిన చెక్కులపై కూడా కొంత శాతం చెల్లించాలంటూ ఆర్ పీ లు హుకుం జారీ చేస్తున్నారు.

దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ పి లను తొలగించి నిస్వార్థంగా పనిచేసే ఆర్ పి లను నియమించాలని డ్రాక్రా మహిళా సంఘాలు సభ్యులు కోరుకుంటున్నారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విజయనగరం : నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 21వ వార్డు ధర్మపురిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేస్తోందన్నారు. పేదలకోసమే ఎన్టీఆర్ కష్టపడ్డారన్నారు. పేదలకు పింఛన్లు తీసుకువచ్చింది ఎన్టీఆరేనని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మాజీమున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు ఐవిపి రాజు, డా.వి.ఎస్.ప్రసాద్, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాధ్, ఎస్ఎన్ఎం రాజు, కర్రోతు వెంకటనర్సింగరావు, 21వ వార్డు కౌన్సిలర్ గేదెల ఆదిబాబు, పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, గోగుల రమేష్, కుటుంబరావు, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, ముద్దాడ చంద్రశేఖర్, బొబ్బాది త్రినాధ్, ఎస్‌కెఎం భాషా, మద్దాల ముత్యాలరావు, తోలాపి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకలక్టర్‌ను కలిసిన
# ఆస్ట్రేలియన్ బృందం



విశాఖపట్నం : ఆస్ట్రేలియన్ కాన్సోలేట్ జనరల్ చెన్నై బృందం శుక్రవారం ఉదయం జిల్లాకలక్టర్ కె.భాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఆస్ట్రేలియన్ డెప్యూటీ కాన్సోలేట్ జనరల్ మిస్టర్ ట్రిస్టాన్ రండల్ , ప్రొగ్రాం మేనేజర్ మిస్టర్ కార్తి కెయన్ వెతేశ్వరన్, మరియు సెక్యూరిటీ బృందం రాయల్ ఆస్ట్రేలియన్ నేవి షిప్స్ విశాఖ వస్తున్నందున కలక్టర్ ను కలసి మాట్లాడారు. ఈ బృందంలో ఆస్ట్రేలియన్ ఆర్మీ కి చెందిన ఎమ్ ఎ.జె డేనియల్ వైట్, ఎస్జీటి జేమ్స్ ఆష్మన్, సిపిఎల్ జోస్పిన్ స్మిత్, రాయల్ ఆస్ట్రేలియన్ నేవికి చెందిన ఎల్ ఇ యుటి గ్యారీమెక్యూగ్, ఎల్ ఇ యుటి బెంజ్ మెన్ ఎడ్వర్డ్స్, ఏబి ఏండ్రియన్ కార్టి తదితర బృందం జిల్లా కలక్టర్ ను కలిసారు.



# భీమిలి కోటకు రాజు ఎవరు ?...

- అవంతికి చెక్ పెట్టెందుకు హరి మాష్టార్ మైండ్
- రౌడీ రాజకీయలాను ప్రోత్సాహిస్తున్న అవంతి వర్గం
- వైసిపిలో సీజన్ నాయకుల హల్‌చల్



మధురవాడ : సార్వత్రిక ఎన్నికల కాలం దగ్గర పడడంతో విశాఖ లో రాజకీయ ముఖ్య చిత్రం రసవత్తరంగా మారింది. విశాఖ నగరానికి దగ్గర ల్లో ఉన్న భీమిలీ నియోజకవర్గం ఎంతో ప్రాముఖ్యం సంతరించుకొంది. ఈ నియోజకవర్గంలో వైసీపీ నుండి ముత్తంశెట్టి శ్రీనువాసురావు టీడీపీ నుండి సబ్బం హరి జనసేన నుండి పంచకర్ల సందీప్ ఎమ్మెల్యే గా భీమిలీ నియోజకవర్గం విషయంలో పోటీపడుతున్నారు. ఎలాగైనా వారికి ఆ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగ విజయం దక్కే విధంగా రాజకీయంగా పావులు కదుపుతున్నారు, ఈసారి భీమిలీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి కావలన్నదే ముత్తం శెట్టి ఆలోచన ఒక వైపు, కొంత కాలం స్తబ్ధతగా ఉన్న సబ్బం ఈ సారి టీడీపీ తరుపున భీమిలిని దక్కించుకునే విధంగా పావులు కదుపుతున్నారు, ఎటువంటి రాజకీయ అనుభవం లేని సందీప్ యువతే లక్ష్యంగా దూసుకుపోతున్నారు,ఇద్దరు హేమ హేమీలు మధ్య పోరుకావడంతో ఈ నియోజకర్గం ఆసక్తిగా మారింది, ఓట్లు తమకే పడేలాగా ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు, ఇందులో మధురవాడ ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉండంతో అభ్యర్థులు తమ ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు, ఒక్కపుడు అవంతి వైపు గెలుపుగాలి వీచిన ఇప్పుడు క్యాడర్ చేస్తున్న వికృత చేష్టలతో ఇరుకున పడ్డారు మధురవాడకు చెందిన వైసీపీ నాయకుడిని మహిళా తనని వేధిస్తున్నాడని బహిరంగంగా నిలదీయ్యడమే కాకుండా చెంప చెళ్లుమనిపించింది, మరో వైపు చిప్పాడలో జనసేన అభ్యర్థిపై దాడితో అవంతి సమాలోచనలో పడ్డారు రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారనే అపవాదు మూట కట్టుకొన్నారు, నియోజవర్గంలో అవంతి సుడిగాలి పర్యటనలు చేస్తున్న వైసీపీలో సీజన్ నాయకులూ ఆధిపత్యం ఎక్కువ కావడంతో క్యాడర్ దూరంగా వుంటున్నారు, వైసీపీ అభ్యర్థి అవంతి సమయపాలన పాటించకపో వడంతో సభలకు వస్తున్నా మహిళలు ఇంటి దారి పడుతున్నారు, లేటుగా ఎంట్రీ ఇచ్చిన లేటెస్టుగా దూసుకు రావడంలో సబ్బం అందివేసిన చెయ్యి అవకాశాలని తన వైపు తిప్పుకోవడంలో దిట్ట, దూరమౌతాది అనుకున్న క్యాడర్లో ధైర్యాన్ని నింపారు, సైలెంట్ గ నియోజవర్గంలో తనదైన శైలిలో అందరితో కలిసి ప్రజలకు దగ్గిరవుతున్నారు ఏ రకమైన విమర్శలు లేకుండా ముందుకు సాగిపోతున్నారు ఇప్పటికే టీడీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానికుడైన తనని గెలిపించాలని కోరుతున్నారు హరి తన మార్కుతో ప్రాచ్యర్థుల గుండాల్లో రైళ్లుపరిగెత్తిస్తున్నారు, అవంతికి చెక్ పెట్టె విధంగా తన రాజకీయాన్ని రంగరించి ఎత్తులు వేస్తున్నారు అలాగే భీమిలి ప్రాంతంలో వున్నా టీడీపీ ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసారని బోగట్టా. ఇదే కొనసాగితే అవంతికి ఓటమి తప్పదని రాజకీయ విశ్లేషకుల అంచనా, మిత్రుడుతో వైరం వైసీపీలో అంతర్గత విభేదాలు అవంతిని సందిగ్ధంలో పడేసింది. ఇక జనసేన అభ్యర్థి సందీప్ ఒక విధంగా వెనకపడ్డారనే చెప్పుకోవాలి రాజకీయంగ యోధులను డీకొనడం కష్టమే ఐనప్పటికీ ప్రచారంలో జోరు మాత్రం తగ్గడంలేదు, ఏది ఏమైనా ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ నియోజకవర్గంలో తమ పట్టు సాధించడానికి అన్ని మార్గాలలో అభ్యర్థులు ప్రయత్నాలు సాగిస్తున్నారు కాని ఎవరెన్ని చేసిన అంతిమంగా భీమిలి కోటకు రాజుని డిసైడ్ చేసేది మాత్రం ఓటరే.

# గంటాకు క్రైస్తవ మతస్తుల మద్దతు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావుకు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నగరంలోని హోటల్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు. ప్రస్తుత ఎన్నికలు నీతికి అవినీతికి మధ్య జరుగుతున్నవని అన్నారు. నలభై సంవత్సరాల మచ్చలేని వ్యక్తిత్వం చంద్రబాబు ది ఐతే,16 నెలల జైలు జీవితం , 31 కేసుల్లో ప్రథమ ముద్దాయి స్థానం జగన్ ది అని గంటా అన్నారు. కాబట్టి విజ్ఞులైన ప్రజలు చంద్రబాబుని గెలిపించడం చారిత్రాత్మిక అవసరమని పేర్కొన్నారు. లోటు బడ్జెట్ లో కూడా చంద్రబాబు అభివృద్ధిని, సంక్షేమాన్ని విస్మరించ కుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని, 200 పింఛను 2 వేలుచేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అన్ని సమస్యలను తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులందరికీ ఇళ్లను కేటాయిస్తామని తెలిపారు. మళ్లీ చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అసోసియేషన్ అధ్యక్షుడు దేవానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని క్రైస్తవులంతా మంత్రి గంటాకు మద్దతిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గంటా శ్రీనివాసరావు గెలుపు కోసం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవులు, యువకులు మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి గంటా శ్రీనివాసరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొల్లా బత్తుల వెంగళరావు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, అసోసియేషన్ ప్రతినిధులు సాంసంగ్ , పలువురు చర్చి ఫాదర్ లు క్రైస్తవ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# గంటా ప్రలోభాలకు వైకాపా నాయకులు లొంగబోరు



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ప్రలోభాలకు లొంగిపోయే పార్టీ మాది కాదని ఉత్తర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె. రాజు ఉద్ఘాటించారు. శుక్రవారం నాడు సీతమ్మధార బి యెస్ లేవుట్ లో గల వై కా పా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గ లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేయుచున్న గంటా శ్రీనివాసరావు గురించి ఆయన అవినీతి గురించి అందరికి తెలిసిందేనని ఆయన మనుషులను కొంతమంది వైస్సార్ పార్టీ నాయకులను కొనేసమని పుకార్లు సృష్టిస్తున్నారని అవన్నీ అవాస్తవమని కెకె రాజు అన్నారు. ఈ గంటా శ్రీనివాసరావు ఇప్పటి ఒకసారి ఎం పి గా, మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి ఒకసారి పోటీ చేసి గెలిచిన నియోజకవర్గ లో ప్రజలకు సరైన న్యాయం చేయక పొగ ఆయన కున్న అధికారంతో అక్కడ అక్కడ ఉన్న వనరులు అన్యా యంగా దోచుకొని ఎన్నికల సమయంలో వేరే నియోజకవర్గ నుండి పోటీచేయడం ఆయనకు అలవాటుగా మారిందని ఆ క్రమంలో ఈ సారి ఉత్తర నియోజకవర్గం పై ఆయన కన్ను పడిందని అందుకే ఇక్కడ పోటీకి దిగాడని ఆయనను గెలిపిస్తే ఇక్కడ ఉన్న కొండలను, పోర్ట్ భూములు కూడా దోచుకుంటాడాని కాబట్టి ప్రజలందరూ గమనించి గంటా శ్రీనివాసరావు అవినీతి ద్వారా దోచుకున్న సొమ్ము మీకు పంచి ఓటు వేయాలని అడిగితే డబ్బు తీసుకొని వైస్సార్ పార్టీ గుర్తు ఫ్యాన్ పై ఓటు వేసి నన్ను గెలిపించి ఆయన ఇచ్చిన సొమ్ము తో వైస్సార్ పార్టీ విజయోత్సవాలు చేసుకోవాలి చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లో గల అన్ని వార్డుల అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు కె.సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు పక్కి దివాకర్, సత్తి రామ కృష్ణా రెడ్డి, కొయ్య ప్రసాద్ రెడ్డి, సనపల చంద్ర మౌలి, బాణాలు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

# ముస్లింల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

## వైకాపా అధికారంలో వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా
## మశీదు అభివృద్ధికి కృషి చేస్తా
## ముస్లిం సోదరులతో వైకాపా అభ్యర్థి ధర్మశ్రీ ఆత్మీయ సమావేశం



చోడవరం : తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లిం సోదరుల సంక్షేమానికి కృషి చేస్తానని చోడవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ తెలియజేశారు. శుక్రవారం స్థానిక మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ధర్మశ్రీ మాట్లాడుతూ స్థానికంగా వున్న మసీదు శిధిలావస్థకు చేరుకుందని, మీ అందరి ఆదరాభిమానాలతో నన్ను గెలిపిస్తే మసీదుకు పూర్వ వైభవం తీసుకువస్తానని, తాను గెలిచిన నెలలోనే ఎంత ఖర్చు అయినా ప్రభుత్వంతో మాట్లాడి మసీదు నిర్మాణం పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ మసీదు ప్రాంగణంలో మహిళలకు ఉపాధి హామీ కింద డిఆర్‌డిఎ సహాయంతో స్వయం ప్రతిపత్తి కలిగిన వృత్తులలో శిక్షణలు ఇప్పిస్తామని ఆయన తెలియజేశారు. ముస్లిం సోదరుల కోరిక మేరకు మసీదుకు మీనార్(గోపురం) ఏర్పాటు చేస్తామని, అలాగే సుమారు రూ.25 లక్షలతో షాదీఖానా (కల్యాణమండపం) ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అంబేర్‌పురంలో నివాసముంటున్న 35 కుటుంబాల ముస్లింలకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా వున్న సమస్యలతో పాటు ఎప్పటినుంచో ముస్లింలకు పెండింగ్‌లో వున్న రోడ్డు సమస్యను తీరుస్తామని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్‌లు కల్పించి ముస్లిం యువతకు అన్ని రంగాలలో అవకాశం కల్పించిన ఘనత ఒక్క వైఎస్సార్ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ముస్లింల సోదరీమణుల పెళ్లికి రూ.2లక్షల 50వేలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. జగనన్న అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా లభిస్తుందని, ప్రత్యేక హోదా ద్వారా పారిశ్రామికంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తద్వారా యువతకు ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 11వతేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించవలసిందిగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, స్థానిక ముస్లిం పెద్దలు ఎస్.కె.అలీ, ఎస్.కె.షుభాన్, మదీనా, రెహమాన్, షేక్ బాజ్జీ, మస్తాన్, ఇషాక్ మదీనా, ఖాసీం, యూసెఫ్, హసీనా, ఫరీద్ మరియు అధిక సంఖ్యలో ముస్లిం మహిళలు పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com